## మణిపూర్ అల్లకల్లోలంపై సిఎం విచారణ

**బహిరంగంగా క్షమాపణలు కోరిన బీరేన్ సింగ్**

ఇంఫాల్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ఈ ఏడాది అంతా ఎంతో కష్టంగా గడిచిపోయింది. చాలామంది తమ కుటుంబాలను కోల్పోయారు. మరికొందరు వారి ఇళ్లను వదిలి వెళ్లాల్సి వచ్చింది. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిపై చింతిస్తున్నాను అని మణిపూర్ ముఖ్యమంత్రి

మిగతా1 2లో..


# ప్రజాజ్యోతి 2025

ప్రతి అక్షరం ప్రజల కోసం


## రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

**విధివిధానాలపై చర్చిస్తున్నాం: మంత్రి తుమ్మల**

ఖమ్మం,డిసెంబర్31(ప్రజాజ్యోతి): రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 01 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 244 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృడ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# వెల్ కం 2025

- ఇక చరిత్రలోకి జారుకున్న 2024
- కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం
- నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు
- తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం



న్యూఢిల్లీ,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగు పెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతిం చింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమ య్యారు. ఆక్లాండ్ స్కై టవర్

మిగతా 12లో..

# 24 గంటల్లోపే కూల్చివేతలా??

నోటీసులు జారీ చేసిన 24 గంటల్లోపే కూల్చివేతలేంటి?

ఇలాగే వ్యహరిస్తే కమిషనర్‌ను కోర్టుకు పిలిపిస్తాం

ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపు

తొలగింపులో హైడ్రా తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): హైడ్రాపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై తీవ్రంగా స్పందించింది. నోటీసులు జారీ చేసి కనీసం 24 గంటలు కూడా గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని అసహనం వ్యక్తం చేసింది.కూల్చివేతలపై హైడ్రా కమిషనర్‌కు గతంలో స్పష్టంగా చెప్పినప్పటికీ అదే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే వ్యవహరిస్తే మరొ కసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరిం చింది. ఎఫ్‌టీఎల్‌లో

మిగతా 12లో..






## సమిష్టి కృషితో వికసిత భారత్

**2024లో అనేక విజయాలు అందుకున్నాం**
**2025లో వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం**
**కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ**

న్యూఢిల్లీ,డిసెంబర్31(ప్రజాజ్యోతి): నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉ ద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్

మిగతా 12లో..

# అరెస్ట్ చేయెుద్దు..



**ఫార్ములా-ఈ రేసు కేసులో మిగిసిన విచారణ**

**తీర్పు ఇచ్చేవరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయెుద్దు**

**మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు**

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయెుద్దని ఆదేశిస్తూ..

మిగతా 12లో..

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

**రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్‌కార్డులపై చర్చ**

**యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం**

**సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ**



హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల

మిగతా 12లో..

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

హైదరాబాద్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం



రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది. అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్ డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..

# ప్రజాపాలనలో అంతా మంచే చేస్తున్నాం

**నల్లగొండ ప్రాజెక్టులపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష**

**ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4లక్షల ఎకరాలకు నీరు**

**దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధవద్దు**

**అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి**

**కేటీఆర్‌ను ఓ రెండు రోజులు ఎంజాయ్ చేయనీయండి**

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు**

**కేసీఆర్ హయాంలో ఒక్కప్రాజెక్ట్ పూర్తికాలే**

**మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళు _న్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసర ఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు

మిగతా 2లో..

## సిఎంతో చర్చల్లో రహస్యమేమీ లేదు

**అంతా బహిరంగంగానే సినీ ప్రముఖుల భేటీ**
**కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు ఆవేదన**

హైదరాబాద్,డిసెంబర్31 (ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. సిఎం రేవంత్‌తో జరిగిన సమావేశం

మిగతా 2లో..

# నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా!

పట్టెడన్నంకోసం పసిబిడ్డల ఆర్తనాదాలు

కాంగ్రెస్‌లో మహనీయులను అవమానపరిచే డీఎన్ఏ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సర్కార్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. అన్నపూర్ణ వంటి నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా అని ఆవేదన వ్యక్తం చేశారు. 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డలు ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహ త్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల

మిగతా 12లో..




# సంపాదకీయం

## కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలిసి రాగా..ప్రధాని మోడీకి మాత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

## సిఎంతో చర్చల్లో రహస్యమేమీ లేదు

అందరికి తెలిసిందేనని అన్నారు. ఇందులో రహస్యం ఏదీ లేదని అంటూ..ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదు.. అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల చిత్రపరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం' అని దిల్ రాజు పేర్కొన్నారు. సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ... సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసం, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా వాళ్లతో సెటిల్ చేసుకొని ఇప్పుడు ఏం మాట్లాడట్లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందించారు.





# ప్రజాపాలనలో అంతా మంచే చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచే ప్రాజెక్ట్ అని, ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణవెళ్ళాంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు. సీరియస్ గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చన్నారు. ఎస్ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. అది పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని, చాలా భాద్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి, డిప్యుటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండని, ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రిగా నేనున్నానన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై సీరియస్ అయిన మంత్రి కోమటిరెడ్డి.. ఎంత ఆలస్యం అయితే అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని, అదిపూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి. నీళ్లు తీస్కోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుల విషయంలో నిధుల కొరత రాకుండా చూస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు. అధికారులు సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చని చెప్పారు. నల్గొండను రాబోయే నాలుగేళ్లలో ఉభయ గోదావరి జిల్లాలను మించి సస్య శ్యామలం చేస్తామని అన్నారు. ఆంధ్ర పాలకులే నల్గొండకు న్యాయం చేశారని చెప్పారు. పదేళ్లు నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఫామ్ హౌస్‌కు, ప్రగతి భవన్‌కు మంత్రిగా పనిచేశారని విమర్శించారు. ఆయనకు రోడ్ల గురించి ఏం తెలుసు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. : కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి... నామమాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. ప్రాజెక్టులపై ఆయన జలసౌధలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వలేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్గ్ ÷ట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు.. రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 18వందల లష్కర్‌లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబోతున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏఈని సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చా

### ప్రతి ఒక్కరికీ న్యాయంగా పనులు చేయించాలనే తపన
### పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు



గుంటూరు,డిసెంబర్31 : ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యల్లమందలో చంద్రబాబు పర్యటించారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి.. వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు. ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా. ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది. డ్రోన్లను కూడా సహాయ కార్యక్రమాల్లో వినియోగిస్తున్నాం. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో నేనొక ప్రాణ స్నేహితుడి గా ఉండి వాళ్లను కాపాడుకుంటాను. నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నా ఆలోచన. నాకు హైకమాండ్ ఎవరూ లేరు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ ' అని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక భద్రతా పింఛన్లను ఒక రోజు ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం పల్నాడు జిల్లా, నర్సరావుపేట మండలం యలమందల గ్రామంలో సీఎం

చంద్రబాబు ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్దిదారులకు ఫెన్షన్ పంపిణీ చేసారు. అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.కాగా రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి ముమ్మరంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కొత్త సంవత్సరం నేపథ్యంలో 31వ తేదీనే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పింఛను డబ్బు ఉండాలని ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టింది. మంగళవారం ఉదయం నుంచి ఇప్పటి వరకు 85.45 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు. ఉదయం 10 గంటలకు సమయానికే 53,22,406 మందికి రూ.2256 కోట్లు పంపిణీ చేశారు. లబ్దిదారుల ఇళ్లను జీయో ట్యాగింగ్ చేసి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు పరిశీస్తున్నారు. ఇళ్ల వద్దే పింఛన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జీయో ట్యాగింగ్ ద్వారా గమనిస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో జీయో ట్యాగింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. కృష్ణా జిల్లా, గుడివాడ 11వ వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. పలువురు లబ్దిదారులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫౌజ్ పింఛన్ల నగదు కూడా ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 'మీ కోసం మీ వెనిగండ్ల' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. మంగళవారం తెల్లవారుజామున ఆరు గంటలకే పెన్షన్ లబ్దిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు ఆయన అందజేశారు. న్యూ ఇయర్‌కు ఒకరోజు ముందుగానే ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేయడంతో పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## మణిపూర్ అల్లకల్లోలంపై సిఎం విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఎన్. బీరేన్ సింగ్ ప్రజలను క్షమాపణలు కోరారు. గత మే నుంచి నేటి వరకు రాష్ట్రంలోని పరిణామాల విషయంలో ప్రజలను క్షమాపణలు కోరుతున్నా' అని సీఎం మీడియా ఎదుట పేర్కొన్నారు. జాతుల మధ్య వైరంతో మణిపుర్‌లో అల్లకల్లోల పరిస్థితులు



నెలకొన్నాయి. రాష్ట్రంలోని ఉద్రిక్త పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ మరోసారి స్పందించారు. ఈ ఏడాదంతా దురదృష్టకరంగా గడిచిందని.. అందుకు రాష్ట్ర ప్రజలను క్షమాపణలు కోరారు. 'రాష్ట్రంలో 12 వేలకు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. 625 మంది నిందితులు అరెస్టయ్యారు. 5,600 ఆయుధాలు, 35 వేల మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత మూడు, నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొనడాన్ని చూస్తూనే ఉన్నాం. మణిపుర్ క్షేమం కోసం తగిన భద్రతా సిబ్బందిని కేంద్ర ప్రభుత్వం పంపింది. అంతేకాకుండా.. నిర్వాసితుల కోసం నిధులను సమకూర్చింది. త్వరలో గృహ నిర్మాణాలు చేపడతాం. వచ్చే ఏడాది నుంచి శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నా' అని విశ్వాసం వ్యక్తం చేశారు. 'రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ ప్రజలకు ఒక్క విషయాన్ని చెప్పాలనుకుంటున్నా. ఇప్పటివరకు మణిపుర్‌లో జరిగిన తప్పిదాలను క్షమించి, చేదు జ్ఞాపకాలను మర్చిపోదాం. రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్తగా మన జీవితాలను ప్రారంభిద్దాం. అన్ని జాతుల వారు కలిసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం పేర్కొ?న్నారు. కాగా.. గతేడాది మే నెలలో మణిపుర్‌లోని కుకీ, మైతేయి తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో ఇప్పటి వరకు 225 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ సహాయ కేంద్రాలలో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలోనే స్పందించిన బీరేన్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

మొదటిపేజీ తరువాయి..

వేయనటువంటి రైతులను తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధమైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణామాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయొద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను కేబినెట్‌లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

మొదటిపేజీ తరువాయి..

అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమ తినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో సినీతారలు

### ఆలోచింప చేసేలా ప్రభాస్ సందేశం

హైదరాబాద్,డిసెంబర్31(ప్రజాజ్యోతి): డ్రగ్స్‌పై సినీతారలు స్పందించాలన్న ఇసెం సూచన మేరకు పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ అవగాహన వీడియో ఇపుడు ఆలోచింపజేస్తుంది. మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ రెబల్ స్టార్ ప్రభాస్ ఇచ్చిన సందేశం ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. 'లైఫ్ లో మనకి బోలెడన్నీ ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి.. కావలసినంత వినోదం ఉంది.. మనల్ని ప్రేమించే మనుషులు.. మన కోసం బ్రతికే మనవాళ్ళు మనకి ఉన్నప్పుడు.. ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్?.. ఈరోజు నుండి డ్రగ్స్ కి గుడ్ బై చెప్పండి.. మీకు తెలిసిన వారెవరైనా డ్రగ్స్ కి బానిసలైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరు'అంటూ ప్రభాస్ తెలిపారు. అయితే, డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ మహా కార్యంలో టాలీవుడ్ హీరోలు, హీరోయిన్స్ తమ సందేశాలను వీడియోల ద్వారా తెలుపుతున్నారు. అయితే, మరికొన్ని గంటల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అందరిలో ఉత్సాహం మొదలైంది. ఈ క్రమంలో ప్రభుత్వం, పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎందుకంటే, తాగి నడుపుతూ ప్రమాదాలు, డ్రగ్స్ తీసుకుని అత్యాచారాలు ఎక్కువ అవుతున్నాయి. కనుకే, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, నడుచుకోవాలని జాగ్రత్త చెబుతూ.. హెచ్చరిస్తున్నారు.

## ఆదర్శ అమ్మకు ఘనంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు

నస్పూర్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): సింగరేణిలో ఉద్యోగం చేస్తూనే పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో తన కర్తవ్యాన్ని నెరవేర్చిన దుర్గం సారమ్మను ఘనంగా సన్మానించారు. మంగళవారం రామకృష్ణపూర్ ఏరియా





ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ పదవి వీరమణ చేసిన సందర్భంగా సింగరేణి ఆఫీసర్లు, తోటి కార్మికులు ఘనంగా సన్మానించారు. పిల్లల చిన్నతనంలోనే తన భర్త చనిపోవడంతో తను కుంగిపోకుండా ధైర్యంగా జీవనం కొనసాగిస్తూ, జీవితంలోని ఆటుపోట్లను జయించి పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని తపనతో వారిని ఉన్నత చదువులు చదివించి వారికి మంచి భవిష్యత్ అందించిన మాతృమూర్తి ఆమె. సారమ్మకు ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు అబ్బాయిలు, పెద్దమ్మాయికి చిన్నతనం లోనే వివాహం చేశారు. రెండో అమ్మాయి విజయ మంచిర్యాల కలెక్టరేట్ లో రెవెన్యూ డిపార్ట్ మెంట్ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది, మూడో అబ్బాయి కృష్ణ సీసీసీ లోని ఆంధ్ర బ్యాంక్ లో అకౌంటెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. నాలుగో అబ్బాయి మహేందర్ కాగజ్ నగర్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఐదో అమ్మాయి లక్ష్మీ చదువుపై శ్రద్ధ లేకపోవడంతో గృహిణిగా ఉంది, తండ్రి లేకపోయిన కృంగిపోకుండా పిల్లలకోసం ఎంత కష్టమైన భరించి తండ్రి వారిని ఉన్నంత స్థానంలో నిలిపిన సారమ్మను పలువురు అభినందించారు. 1992లో ఉద్యోగంలో చేరి అప్పటి నుండి నేటి వరకు సుమారు మూడు దశాబ్దాల పైన ఎటువంటి రిమార్క్ లేకుండా ఉద్యోగం చేయాడం గొప్పవిషయమని పలువురు అబినంధించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. డిసెంబర్ 31ఘనంగా సన్మానిస్తున్న ఆసుపత్రి సిబ్బంది చారలమ్మ సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని పలువురు కోరారు.

## జనవరి 3, 2025న బహిరంగ విచారణ

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): షెడ్యూల్డ్ కులముల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డా! జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో జనవరి 3, 2025 రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ



మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్) ప్రజల అభిప్రాయాలను బహిరంగ విచారణలో స్వీకరించడం జరుగుతుందని, జనవరి 3, 2025న ఉదయం 11 గం ||ల నుండి మధ్యాహ్నం 2 గం! ||ల వరకు జరుగనున్న బహిరంగ విచారణలో జిల్లాలోని అన్ని ఎస్.సి. కులాల సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలు, వినతులు సమర్పించవచ్చని తెలిపారు.

## విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు.

బోథ్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) బోథ్ మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శైలజా మాట్లాడుతూ నూతన సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్లో ఒక పేజీ మారడం కాదు. అది కొత్త ఆశలకు, కొత్త ప్రారంభాలకు, కొత్త అనుభవాలకు నాంది అని అన్నారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు మరింత కొత్త



నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పిల్లలు ఉత్సాహంతో పాటలకు నృత్యాలను చేశారు. అంతేకాకుండా సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు తదితరులుపాల్గొన్నారు.

## రాడ్డు మరమ్మత్తులు చేయించిన ప్రవీణ్ నాయక్

నార్నూర్ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ) మండలంలోని తాడిహడప్నూర్ నుంచి నార్నూర్ వరకు వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్న విషయం తెలుసుకున్న దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దారావత్ ప్రవీణ్ నాయక్ స్పందించి తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చెపట్టారు. రోడ్డు సమస్య పరిష్కారం కొరకు ముందుకు వచ్చిన ప్రవీణ్ నాయక్ కు ప్రయాణికులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## వార్షిక తనీఖీల్లో భాగంగా బెల్లంపల్లి ఏసిపి కార్యాలయుంను తనిఖి చేసిన సిపి



బెల్లంపల్లి, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి) వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి ఏసిపి కార్యాలయం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి తనీఖీ చేశారు. తనీఖీ లో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కి ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలకారు. సాయుధ పోలీసులు చేసిన గౌరవ వందనం స్వీకరించి అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ ఏసీపీ రవి కుమార్ ని అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్లో వున్న ఎస్సీ ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్%-%డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో మరింత శ్రమించడంతో పాటు, ప్రోయాక్టీవ్ పోలీసింగ్ ఉండాలి. నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని నూతన సంవత్సరం లో నేరాల నియంత్రణ, కట్టడికి ముందస్తు ప్రణాళిక తో ఉండాలని క్రైమ్ రేట్ ఇంకా తగ్గించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు.

ఈ తనీఖీలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫజాలోద్దీన్, తాండూర్ సీఐ కుమారస్వామి, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.



## పోతరాజుల తిరుపతి దివ్యభారతికి పుత్రుడు జన్మించిన సందర్భంగా సాయి భోజన్



బెల్లంపల్లి, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి) పోతరాజుల తిరుపతి దివ్యభారతి దంపతుల కుటుంబంలో వారసుడిగా ఏకైక పుత్రుడు డిసెంబర్ 26 గురువారం రోజున జన్మించిన సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు పోతరాజుల తిరుపతి కుటుంబీకుల ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి,జెరిపోతుల చంద్రకళ సేవకులు ఈగురపు భాస్కర్, కాడపాక మహేందర్ ఎస్ డి షాహిన్ ఎస్.కె పర్వీన్ ఆరుట్ల మౌనిక,మరియు దాతలు పోతరాజుల తిరుపతి దివ్యభారతి ,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కఠిన చర్యలు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇసుక డంప్ నుండి మాత్రమే ఇసుక తీయడం జరుగుతుందని, ఈ డంప్ సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, చెక్పోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం చింతపల్లి వేబ్రిడ్జ్ నుండి 328 ట్రిప్పులలో 1 వేయి 812 మెట్రిక్ టన్నుల ఇసుకను 47 వేల 468 రూపాయలకు విక్రయించడం జరిగిందని, కొల్లూర్ వద్ద ఉన్న 3 వేబ్రిడ్జ్ల నుండి 78 ట్రిప్పులలో సుమారు 2 వేల 340 మెట్రిక్ టన్నుల ఇసుకను 8 లక్షల 77 వేల 500 రూపాయలకు విక్రయించడం జరిగిందని, ఒక టిక్కప్రలో దాదాపు 80 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంటుందని, అంతకు మించి ఉన్నట్లయితే అన్లోడింగ్ చేయడం జరుగుతుందని, ఒక కిలో ఇసుక కూడా నిబంధనలకు మించి లోడింగ్ చేయడం జరుగలేదని తెలిపారు. ఓవర్ లోడ్తో ఇసుక తరలిస్తున్న అంశంలో 2028 సంవత్సరంలో 82 కేసులు నమోదు చేసి 10 లక్షల 77 వేల 120 రూపాయలు, 2024 సంవత్సరంలో 4 కేసులు నమోదు చేసి 2 లక్షల 12 వేల 860 రూపాయలు జరిమానా రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఒక లారీ పట్టు బడినట్లయితే 1 లక్ష రూపాయలు, ట్రాక్టర్ అయితే 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. 2028 సంవత్సరంలో 1989 ట్రిప్పులలో తరలిస్తున్న 556 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 16 వేల 680 రూపాయలు, 2024 సంవత్సరంలో 686 ట్రిప్పులలో తరలిస్తున్న 2 వేల 744 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 74 వేల 88 రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక డంప్, తరలింపు, వివరాల నమోదు వంటి అన్ని అంశాలు




పారదర్శకంగా జరుగుతున్నాయని, (ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుకను నిబంధనలకు లోబడి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించవచ్చని, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, చెన్నూర్ మడలం అక్కెపల్లి, నెన్నెల మండలం ఖర్జి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ల ద్వారా జిల్లాలోని స్థానిక అవసరాలకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్ళలో ఇసుక అక్రమ రవాణాపై వివిధ కోణాలలో వార్తలు వస్తున్నాయని, ఒక్కసారి ప్రజలలోకి వెళ్ళిన వార్తను తిరిగి తీసుకోలేమని, పాత్రికేయులు బాధ్యతగా వ్యవహరించి ఈ అంశంపై నిజ నిర్ధారణ చేసుకొని, పూర్తి ఆధారాలతో వార్తలు ప్రచురించాలని / ప్రసారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఆదివాసులను వంచించాయి

### -స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఆ రెండు పార్టీలకు గట్టి ఎదురు దెబ్బ

### -బోథ్ పలు గ్రామాల పటేళ్లు, గ్రామ పెద్దలు కాంగ్రెస్లో చేరిక

బోథ్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ఆమోదయోగ్యమైన పాలనా నచ్చి, బోథ్ మండలంలోని పలు ఆదివాసి గ్రామాల ప్రజలు గ్రామ పెద్దలు మంగళవారం బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆదివాసి గ్రామాలకు బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఏమీ చేయలేదని విమర్శించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆదివాసి గ్రామాల ప్రజలు కష్టసుఖాలను వారి ఆచార సంప్రదాయాలను, తెలుసుకోవడంతోపాటుగా పల్లెలలో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు తీసుకుంటున్నరని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వెంటే ప్రజలు ఉంటున్నారని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పిప్పలదారి నుండి సుభాష్ బృందం, కొత్తపల్లి, రేండ్లపల్లి గ్రామస్తులు, కేశవ గూడ, జైతు గుడా, పటేల్స్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసి కురుమ మహేందర్, సీనియర్ నాయకులు శంషుద్దీన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం



పోతారెడ్డి, బజార్హత్నూర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 95 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 78 వేల 741 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా



ఇందులో 28 వేల 982 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 8 వేయి 169 మంది రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 147 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు.

## సేవాలాల్ ఆడిటరియం పనుల పరిశీలన

నార్నూర్ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ) మండలంలోని మల్లంగి గ్రామంలో దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ నిర్మిస్తున్న సేవాలాల్ ఆడిటరియం పనులను



పంచాయతీ రాజ్ ఎస్ఈ జాదవ్ ప్రకాష్,జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, పంచాయతీ రాజ్ %ఐజు% ధర్మేందర్ ఆడే, మాజీ సర్పంచ్ రాజు నాయక్, %ూ=ుఖ% మండల అధ్యక్షులు శ్రీనివాస్, రాజ్ కుమార్ %ూా% శ్రీనివాస్, కృష్ణ దిలీప్ లు పరిశీలించారు. తన సొంత ఖర్చులతో ఆడిటరియం నిర్మిస్తున్న ప్రవీణ్ నాయక్ ను అభినందించారు. సమాజ ఆస్తిత్వం కోసం కృషి చేయడం హర్షానియమన్నారు.

## జనవరి 31 వరకు జిల్లా అంతట 30 పోలీస్ యాక్ట్ 1861:జిల్లా ఎస్పీ

నిర్మల్ టౌన్ డిసెంబర్,31(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు ఈనెల 1 నుండి జనవరి 31 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి..జానకి షర్మిల మంగళవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను, జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధమని,నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులని ఎస్పి పేర్కొన్నారు



## గ్రామ ఇందిరమ్మ కమిటీలో జక్క బాపు రెడ్డికి చోటు

బోథ్, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) బోథ్ మండలంలోని దన్నూరు బి ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలో గ్రామానికి చెందిన యువ నాయకుడు జక్క బాపు రెడ్డికి చోటు దక్కింది అని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం బాపు రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలో చోటు లభించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ కమిటీలో చోటు దక్కడానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కృషి ఎంతగానో ఉన్నదని తెలిపారు. అలాగే ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా అర్హులైన నిరుపేదలకు న్యాయం చేసే విధంగా తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే నిజమైన పేదవారికి ఇండ్లు లభించేలా తన వంతుగా సాయ శక్తుల కృషి చేస్తానని చెప్పారు.



## మద్దూరు పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ ప్రారంభం

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్31:**
నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన తహశీల్దార్ మహేష్ గౌడ్. మద్దూర్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ప్రారంభం అనేది పట్టణ జర్నలిస్టులకు ఒక గొప్ప అవకాశం.ఇది వారికి ఒకే వేదికను అందిస్తుంది,వారు తమ






ఆలోచనలను పంచుకోవచ్చు, సమాచారాన్ని మార్పిడి చేసుకోవచ్చు మరియు వారి వృత్తిపరమైన అభివృద్ధికి కృషి చేయవచ్చు.ప్రెస్ క్లబ్ సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయవచ్చు.ఈ సందర్భంగా వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని సూచించారు.ఎస్సై రామ్ లాల్ మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజల చట్ట విరుద్ధ సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అలాగే పోలీసులు మరియు జర్నలిస్టులు కలిసికట్టుగా నిబద్ధతతో వ్యవహరిస్తే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నెరవేర్చవచ్చు అని అన్నారు.సీనియర్ జర్నలిస్టు అంజయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలను స్పష్టంగా పత్రిక మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు అధికారుల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారెడ్డి,ఎంపీఓ రామన్న,ఏపిఎం నారాయణ,వివిధ పార్టీల నాయకులు, వివిధ పత్రిక మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**అడ్డాకుల, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)**
అడ్డాకుల మండలంలోని కందూరు అనుబంధ గ్రామమైన గౌరీ దేవి పల్లి గ్రామానికి చెందిన పిచ్చిగుంట్ల ఆంజనేయులు, కందూరు గ్రామానికి చెందిన బుర్ర గళ్ళ భీమన్నలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం




తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శంకర్, బుడ్డన్న యాదవ్, నాగన్న యాదవ్, శేఖర్, రాములు, శాంతయ్య, రాజు, పిట్టల రాములు, శ్రీనివాసులు, నారాయణ, కొండన్న, బాలరాజు, బురాను, ఎల్లయ్య, కులపెద్ద,లు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల కలలు నెరవేరాలి

### -జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
### -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 31ప్రజా జ్యోతి**



2025 కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల కలలు నెరవేరాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆకాంక్షించారు.కొత్త సంవత్సరం ప్రారంభానికి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం తన చాంబర్లో కలెక్టర్ మాట్లాడుతూ 2025 కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖ సంతోషాలతో విలసిల్లాలని,కొత్త ఆలోచనలు,సరికొత్త నిర్ణయాలు,ఆశలు, ఆశయాలతో ముందుకు వెళ్లాలని,ప్రకృతిలో ఉన్న అందాన్ని,సున్నితమైన భావాలను, అందమైన మనసును హత్తుకునేలా నూతన సంవత్సరంలో మాత్రమే కాకుండా ప్రతినిత్యం జీవితాంతం ఆస్వాదిస్తూ,గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరిన్ని ఉన్నత ఆశయాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘంలో గద్వాల వాసులకు చోటు

**గద్వాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘంలో





గద్వాల వాసులకు చోటు లభించినట్లు గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని పద్మశాలి భవన్ లో జరిగిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రత్యేక సమావేశంలో గద్వాల జిల్లా నుండి పులిపాటి వెంకటేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియామక పత్రం ను రాష్ట్ర అధ్యక్షుడు కామర్తపు మురళి అందజేశారు.అలాగే కాడిగె రాము,ఏర్వ రఘుకు ఆర్గనైజింగ్ సెక్రటరీ,దామ భీమరాయుడు,దామ వీరన్న, తిరుమల చంద్రశేఖర్, మహంకాళి శ్రీనివాస్,పల్లె శ్రీనివాసులు లకు జాయింట్ సెక్రటరీ లుగా,కార్యవర్గ సభ్యులుగా వేల్పుల నర్సింహులు,కొంకతి శ్రీనివాసులు, ఎర్రబాటి లక్ష్మన్న,నీలి రామకృష్ణ, ఎర్రబాటి నరేష్,పులిపాటి నాగప్ప,నీలి నాగరాజు,కస్తూరి సర్వేష్ లకు నియమింపజేసినట్లు జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్చి 9వ,తేదీన జరిగే17వ,అఖిల భారత పద్మశాలి మహాసభ మరియు 8వ,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను విజయవంతం చేయాలని దానికి కావలసిన ఏర్పాట్లు,వసతులు అన్ని కార్యక్రమాలు సవ్యంగా జరిగేటట్లు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధ్యక్షుడు కామర్తపు మురళి తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు,పద్మశాలి కులభాందవులు పాల్గొని, మహా సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 33జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు,వ్యాపారవేత్తలు, విద్యావంతులు,మహిళలు పాల్గొన్నారు.

# కబ్జా కొరల్లో సర్కార్ భూమి

**సర్వే నెంబర్ 293లో 4.32 ఎకరాలు రియాల్టర్లు కబ్జా**
**1955 నుండి2012-2013 సర్కార్ పట్టా భూమిగా నమోదు**
**నేడు 16 మంది పేరున ధరణిలో అక్రమ పట్టాలు పొందిన వైనం**
**ఆ భూమి విలువ మార్కెట్లో 12కోట్లు పైనే**
**ఇది ముమ్మాటికి ప్రభుత్వ భూమి**
**విచారణ జరిపి చర్యలు చేపడతాం**
**అచ్చంపేట ఆర్డిఓ మాధవి**

**నాగర్ కర్నూల్ 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**
అచ్చంపేట మున్సిపల్ పరిధి లోని తొమ్మిదవ వార్డులో.. సర్వేనెంబర్ 293 లో 1954- 55 ఖస్రా పహాని ప్రకారం సర్కార్ భూమిగా ఆర్ ఓ ఆర్ లో కూడా నమోదైన భూమి 2012 -2013 వరకు ప్రభుత్వ భూమిగా నమోదుగా ఉన్నది. అట్టి భూమిపై కొందరు స్థిరాస్తిపరుల కన్ను ఆ భూమిపై పడింది దీంతో కొంతమంది అధికారుల అండదండలతో ఆ పోరంపోగు భూమిని యథేచ్ఛగా కబ్జా చేసి 16 మంది పేర్లపై ఆ భూమి నమోదు కావడంపై అచ్చంపేట పట్టణంలో కలకలం రేపిన ఘటన చోటు చేసుకుంది పూర్తి వివరాల మేరకు ఇలా ఉన్నాయి. సర్వేనెంబర్ 293 ఖస్రా పహాని 1954-1955లో సర్కార్ భూమిగా నమోదు ఉండగా.. ఆర్ ఓ ఆర్ లో కూడా 2012 వరకు ఉండగా తదనంతరం ఓ విశ్రాంత ఆర్మీ సైనికుడి పేరు మీదుగా రెవెన్యూ అధికారులు ప్రత్యక్షంగా గాను పరీక్షంగా గాను సహకరిస్తూ, పట్టాలు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతను మృతి చెందిన తదనంతరం మరొకరి చేతిలోకి మారినట్లు విశ్వసనీయమైన సమాచారం. కాగా ఆ భూమి యొక్క విలువ సుమారుగా మార్కెట్లో 12 కోట్ల రూపాయల విలువ మేరకు ఉంటుందని తద్వారా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఇండ్లు లేని కటిక నిరుపేదలకు లేక ప్రభుత్వ భవనాల కొరకు కేటాయిస్తే బాగుంటుందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం సరైంది కాదు..**
**గిరిజన నాయకుడు మంగ్యా నాయక్**



అచ్చంపేట పట్టణం శ్రీశైలం నాగర్ కర్నూల్ ప్రధాన రహదారిపై ఉన్న సర్కారు భూమి సర్వే నెంబర్ 293 ఖస్రా పహాని, 2013 వరకు ఆర్ ఓ ఆర్ లో ప్రభుత్వ భూమిగా నమోదుగా ఉన్న భూమిని కొంతమంది రియాల్టర్లు అక్రమంగా పాస్ బుక్కులు సృష్టించి, ఈ సంవత్సరంలో 16 మంది పైన ధరణిలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని మంగ్యా నాయక్ ఆరోపించారు. అదేవిధంగా ఈ అక్రమణాపై గతంలో 2013 జూన్ మూడో తేదీన అధికారులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదని మంగ్యానాయక ఆరోపించారు. అదేవిధంగా ఈ నెల 18వ తేదీన మళ్లీ ఫిర్యాదు చేయడం జరిగిందని గిరిజన నాయకుడు మంగ్యా నాయక్ పేర్కొన్నారు. కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని మంగనాయక్ సంబంధిత రెవెన్యూ అధికారులకు కోరారు.

**ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలం పై విచారణ చేపట్టుతాము: ఆర్డీవో మాధవి**



అచ్చంపేట శివారులో ఉన్న 293 సర్వేనెంబర్ లో ఉన్న నాలుగున్నర ఎకరాల భూమి ఖస్రా పహానిలో కూడా సర్కార్ భూమిగా ఉందని అలాగే 2012-13 వరకు కూడా ఆర్ఓఆర్ లో కూడా పోరంపోగు ప్రభుత్వం భూమిగా నమోదయి ఉన్నదని. ఈ ప్రభుత్వ భూమి.. వేరే వాళ్ళ మీద ఎలా పట్టా అయిందో విచారణ చేపట్టుతామని ఆర్డీవో మాధవి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పరంపోగుభూమి పై కొనడం గాని అమ్మడం గాని ఎవరికి అధికారాలు ఉండవని ఆమె స్పష్టం చేశారు. మోకాపై పోయి పనులు నిలిపి వేయాలని ఆర్ ఐ కృష్ణాజికి ఆదేశాలు జారీ చేశారు. విచారణ తర్వాత పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆమె పేర్కొన్నారు

## యువత మారకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా చర్యలు తీసుకోవాలి:జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ

**గద్వాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
యువత మాదకద్రవ్యాల బారీన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ఆదేశించారు. డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. మారుమూల గ్రామాలు,బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం



మంగళవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, వాటి దుష్ప్రభావాలపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.
ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి,మాదక ద్రవ్యాల వైపు విద్యార్థులు ఆకర్షితులు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని ఆదేశించారు.పాఠశాలలో పేరెంట్,టీచర్ మీటింగ్‌లో అందించాలన్నారు.గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ అధికారులు తనిఖీ చేయాలన్నారు.మాదక ద్రవ్యాలు,గంజాయి రవాణా కాకుండా చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలన్నారు.నేటి యువతపై తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని,తప్పుడు దారులలో వెళ్లకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములని సూచించారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,డిడబ్లుఓ సునంద,ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గణపతి రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల దీక్ష ఫలించింది

**గద్వాల్,(ప్రజా జ్యోతి) డిసెంబర్ 31:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గత 14 రోజుల నుండి



న్యాయవాదులంతా కలిసి దీక్షను చేపట్టడం జరిగింది.జిల్లా కోర్టును పూటన్ పల్లి స్టేజి సమీపంలో ఉన్నటువంటి స్థలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోర్టును నిర్మించాలని అక్కడ స్థలాన్ని కేటాయించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదైతే బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థలాన్ని కేటాయించడం జరిగిందో ఆ స్థలంలో కోటను నిర్మించాలని ప్రకటించడంతో న్యాయవాదులంతా కలిసి అక్కడ కోర్టు నిర్మించవద్దు అంటూ మాకు పిజెపి క్యాంపులోనే జిల్లా కోర్టునుని ర్మించాలని, అందరికీ అనుకూలంగా అక్కడున్నటువంటిస్థలము బాగుంటుంది అని దీక్షచేపట్టడంజరిగింది.ఇట్టి విషయమును నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి,అలంపూర్ మాజీ



ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గద్వాలలో న్యాయవాదుల యొక్క దీక్ష చేపట్టినటువంటి విషయమును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అటు దీక్షనువిరమించినట్టు వారు అనుకున్నటువంటి స్థలంలోనే జిల్లా కోర్టును నిర్మించాలనిముఖ్యమంత్రి తెలిపినట్టుగా ఎంపీ మల్లు రవి,సంపత్ కుమార్ బార్ అసోసియేషన్ కు ఫోన్ ద్వారా తెలపడం జరిగింది.దీంతో దీక్ష చేస్తున్న న్యాయవాదులు వారి దీక్షను విరమించారు.

## ఘనంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జడ్చర్ల : డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)**
జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలను జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలోని జడ్చర్ల బాలానగర్ రాజాపూర్ నవాబుపేట మిడ్జిల్ ఊరుకొండ మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని పలు వార్డులో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికల వద్ద కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ సమస్త వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అభిమానులు రక్తదానం చేశారు పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరుపేదలకు దుస్తుల పంపిణీ అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా అరుణాచల దేవాలయాన్ని దర్శించుకున్నారు జన్మదిన వేడుకల్లో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు నిత్యానని బాలరెడ్డి



రాజా పెద్ది బాలకృష్ణ మినాజ్,మహమ్మద్, మహమ్మద్ ఆసిఫ్,అల్వాల్ రెడ్డి రాజేందర్ గౌడ్ కృష్ణయ్య బుక్క వెంకటేష్ బాద్మి రవిశంకర్ భరత్ మధుసూదన్ రెడ్డి మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనిరుద్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వానలు నడిపితే కఠిన చర్యలు

**కృష (ప్రజా జ్యోతి) /ప్రతినిధి డిసెంబర్/31**



మద్యం సేవించే వాహనాలను నడిపితే కఠినమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, కృష్ణ ఎస్ఐ నవీద్ అన్నారు. మంగళవారం కృష్ణ మండలంలోని టైరోడు చౌరస్తాలో ఎస్ఐ నవీద్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలు ఆపి, వాహనాలను పత్రాలను పరిశీలించారు. రాంగ్ రూట్లో ప్రయాణం నేరమని, వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాల పత్రాలు కలిగి ఉండాలన్నారు. లేకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులు ఇకపై ఒక్క బైక్ పై త్రిబుల్ రైడింగ్ ఉన్న వెంటనే యాక్షన్ తీసుకుంటాము అన్నారు. అలాగే హెల్మెట్ ఉంటే ప్రాణాలని కాపాడుకోవచ్చని హెచ్చరించారు. హెల్మెట్ లేకుంటే చలాన్ తప్పదని ఎస్ఐ నవీద్ తెలిపారు.

## ప్రజల మధ్యలో కోర్టు ఉండాలి: సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్

**గద్వాల (ప్రజాజ్యోతి) డిసెంబర్ 31:** గద్వాల జిల్లా కేంద్రంలో గత 14 రోజులనుండి జరుగుతున్న న్యాయవాదుల ధర్నాకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అనంతరం ఆయనమాట్లాడుతూ..ప్రజలు కక్షిదారుల కోరిక మేరకు కోర్టు గద్వాల్ పట్టణం



లోని నిర్మించాలని ప్రజల కు సౌకర్యవంతంగా ఉంటుంది అని అన్నారు.పుటన్ పల్లిలో కోర్టు నిర్మిస్తే కక్షిదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు అని అందువలన గద్వాల్ పట్టణంలోనే నూతన కోర్టు నిర్మించాలని రవాణా సౌకర్యానికి బస్టాండ్.మరియు ఎమర్జెన్సీకి ప్రభుత్వ హాస్పిటల్ దగ్గరలో ఉంటాయని పీజేపీ క్యాంప్ లో నూతన కోర్టు భవన సముదాయాన్ని నిర్మించడం వలన ప్రజల కు అనుకూలంగా ఉంటుందని ప్రజల అభిప్రాయం మేరకు నూతన కోర్టు భవన నిర్మాణం పీజేపి క్యాంప్ లోనే జరుగునట్లు జిల్లా కలెక్టర్ సహృదయంతో స్పందించి నిర్ణయం తీసుకుంటారని మరియు ఇటు విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా న్యాయవాదుల యొక్క దీక్షను స్పందిస్తారని మాట్లాడడం జరిగింది.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు:జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ

**గద్వాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తి పదవీ విరమణకు చేరుకుంటారని,వారి ఉత్తమ సేవలే



వారికి గుర్తింపు తీసుకువస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. మంగళవారం ఐడిఓసి తమ ఛాంబర్ నందు జిల్లా క్రీడా అధికారి బి.ఎస్ ఆనంద్ గారి పదవీ విరమణ సందర్భంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,బి.ఎస్. ఆనంద్ గారు గద్వాల జిల్లాలో క్రీడా రంగంలో చేసిన కృషి, క్రీడా కార్యక్రమాలలో అందించిన మార్గదర్శకత అభినందనీయమైనవి అని ప్రశంసించారు.ఆయన వ్యక్తిగతంగా,వృత్తి పరంగా ఉత్సాహభరితంగా ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనివారని అన్నారు. రిటైర్మెంట్ పొందిన తరువాత భవిష్యత్ జీవితం బాగుండాలని,ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావు,ఎ.ఓ వీర భద్రప్ప,అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ సర్వే పరిశీలించిన ఎంపీడీవో జానయ్య

**కృష్ణ, డిసెంబర్ 31( ప్రజా జ్యోతి):**



కృష్ణ మండలం గుడేబల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని మారుతి నగర్ లో ఎంపీడీవో జానయ్య మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను ఎంపీడీఓ జానయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా మండలంలో సర్వే దాదాపుగా పూర్తి అయిందని తెలిపారు. ఈ సర్వే లో మురహరి దొడ్డి పంచాయతీ కార్యదర్శి రాజు, పంచాయతీ వర్కర్ సి తిమ్మప్ప (తిమ్మరాజు) తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో ల్యాప్రోస్కిపీ సర్జరీ

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 31ప్రజా జ్యోతి:**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లాఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్. రఘు ఆధ్వర్యంలో ల్యాప్రొస్కోపి సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. పేషెంట్ కు అత్యవసర పరిస్థితి ఏర్పడడంతో మెరుగైన చికిత్స అందించే క్రమంలో ల్యాప్రొస్కోపి ద్వారా శాస్త్ర చికిత్స నివాహించి నట్లు సూపరింటెండెంట్ డాక్టర్.రఘు తెలిపారు.



## పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**తొర్రూరు, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు మండలం పోలెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ, విద్యార్థి బృందం ముందస్తుగా 2025 నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోఅందమైన రంగవల్లికలను తీర్చి దిద్దడంతోపాటు, కేక్ కట్ చేయడం,మిఠాయి పంపకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమా,సహఉపాధ్యాయులు శ్రీనివాస రావు ,స్వాతి,ఝాన్సీ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు డ్రైవర్లకు కనీస వేతనం అమలు చేయాలి



**తొర్రూరు, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి )** రైస్ మిల్ డ్రైవర్లకు కనీస వేతనం అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ )మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ ప్రాంత పరిధిలో గత ఆరు రోజులుగా రా రైస్ మిల్లు డ్రైవర్లు వేతనాల పెంపు కోసం సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. యజమానుల పిలుపుతో మంగళవారం తొర్రూరులోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జరిగిన చర్చలు విఫలమైన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కార్మికుల నుద్దేశించి ప్రసంగించారు .పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని రకాల ధరలు ఆకాశాన్నింటి కార్మికులు వారి కుటుంబాలు ఖర్చుల భరించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రా రైస్ మిల్ యజమానులు సానుకూలంగా ఆలోచించి పెంచాలని వేతనాలను పెంచాలని కోరారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ప్రతి కార్మికుడికి 26000 ఇవ్వాలని సామాజిక భద్రత కింద తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం హమాలి అండ్ మిల్లు డ్రైవర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారిని వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు యాకయ్య , ప్రధాన కార్యదర్శి బాలు , కార్యవర్గ సభ్యులు శ్రీను, వెంకన్న, అనిల్, భాష ,శివ, రవీందర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బచ్చన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్



**బచ్చన్నపేట డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):** మండల ప్రజలకు , రైతు సోదరులకు, అధికారులకు,వ్యాపారస్తులకు, యువతకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2025 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలుగాలని ఆకాంక్షించారు. సంవత్సరాలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. కానీ ప్రతీ కొత్త సంవత్సరం ఎన్నో ఆశలను, మరెన్నో ఆశ యాలను మోసుకొస్తుంది. మనం ఇప్పటివరకు చేయలేనివి, ఈ కొత్త ఏడాదిలో అయినా పూర్తి చేయాలని గుర్తు చేస్తుంది. కాలం ఆగదు, గడిచిన క్షణం వెనక్కి రాదు. కాలం ఎలా అయితే ముందుకు వెళ్తుం దో, అలాగే మనమంతా కూడా ముందుకు వెళ్లాలి, పురోగమించాలి. అనుకున్న పనులు నెరవేరాలి, అన్ని శుభాలు జరగాలి అని ఆశిద్దాం. భవిష్యత్తు బాగుండాలని కలలు కందాం, ఆ కలలు నెరవెర్చుకునే దిశగా అడుగులు వేద్దాం అని ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవండి

- మరిపెడ ఎస్సై బొలగాని సతీష్

**మరిపెడ,డిసెంబరు31(ప్రజాజ్యోతి)** మవిద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు క్రమశిక్షణతో ముందుకుసాగాలని మరిపెడ సబ్ ఇన్స్పెక్టర్ బొలగాని సతీష్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని గ్లోబల్ ప్రయివేటు పాఠశాలలో ప్రిన్సిపల్ బెన్ని ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ అవేర్ నెస్ కార్యక్రమానికి కరస్పాండెంట్లు జరుపుల కాలు నాయక్,షేక్ అఫ్జల్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ సమాజంలో చాలా అసాంఘీక శక్తులు టీనేజర్స్ ను చెడు వైపునకు మళ్లించేందుకు చూస్తాయని,వాటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో కూడిన చదువుని అభ్యసించాలని ఆకాంక్షించారు. అనంతరం ధైర్యంగా 31డిసెంబర్ సందర్భంగా పలు సూచనలు చేసిన విద్యార్థినులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ భోధన,భోధనేత సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల పెంచాలి



- తెలంగాణ డయాగ్నస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలి.
- ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలి

**మరిపెడ,డిసెంబర్31(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ చూడాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విధంగా, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలన్నారు. ప్రతి బుధవారం, శనివారాలలో క్రమం తప్పకుండా పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చి వివరాలను ఆన్లైన్లో తప్పకుండా నమోదు చేయాలన్నారు. టీబీ జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండామందులు వాడేలా చూడాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలని తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టిక్కి క్రమం తప్పకుండా రక్త నమూనాలను పంపాలన్నారు.అడేవిధంగా ప్రతి మంగళ వారం, శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. అనంతరం రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధిరికి డాక్టర్ గుగులోతు రవి, డాక్టర్ స్వామి, సూపర్వైజర్లు కృష్ణ, ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మీ మాధవి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండల అధ్యక్షుడిగా వెంకన్న మాదిగ



**మరిపెడ,డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం. జె. ఎఫ్. మరిపెడ మండల అధ్యక్షులుగా చింత వెంకన్న ను నియమించడం జరిగిందన్నారు. ఈ మేరకు నియామక పత్రం మహబూబాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ. ఎం. ఎస్.పి. జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య, మాదిగ. సీనియర్ జర్నలిస్ట్ జిన్నా లచ్చయ్య,వంకాయలపాటి తిరుమలరావు, చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం. జె. ఎఫ్.మరిపెడ మండల అధ్యక్షులుగా చింత వెంకన్న ను నియమించడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎం. జె .ఎఫ్.మాదిగ జర్నలిస్టుల ఫోరం. మాదిగ జర్నలిస్టు అందరినీ ఏకం చేసి జాతి ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మరిపెడ మండల మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు చింత వెంకన్న అన్నారు.మంగళవారం మరిపెడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన మాట్లాడుతూ మాదిగల ఆంక్షలు మేరకు మాదిగ జాతి ఉద్యమంలో నా వంతు పాత్ర కల్మషం లేకుండా నిర్వహిస్తానని నాపై నమ్మకంతో నాకు అప్పజెప్పిన బాధ్యతను మరింత బలాన్ని చ్చిందని తన ఎన్నిక కు సహకరించిన ఎం. ఎస్. పి .జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ,గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్ల అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్, మాదిగ, ఎం .ఎస్. పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, మరిపెడ మండలం ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షులు జినక స్వామి మాదిగ, కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్, మరిపెడ మండల జర్నలిస్ట్ లు భాష్పాంగు సోమన్న మాదిగ, భాష్పాంగు, వెంకన్న మాదిగ, తప్పెట్ల ఉపేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పార్కులలో పునరుద్ధరణ పనులు చేపట్టండి



- బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):** పార్కులలో పునరుద్ధరణ పనులు చేపట్టాలని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన అధికారులను ఆదే శించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 27 పార్కులలో దెబ్బతిన్న వివిధ అభివృద్ధి పనులను చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకోసం ఉద్యానవన, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయంతో వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పార్కులలో దెబ్బతిన్న ఓపెన్ జిమ్ పరికరాలు, పిల్లలు ఆడుకునే ఆట పరికరాలు గుర్తించి వాటికి వెంటనే మరమత్తులు చేసి దెబ్బతిన్న లైటింగ్ ను తిరిగి ఏర్పాటు చేయాలని ఇందుకోసం అంచనాలు తయారు చేయాలని తెలిపారు. పార్కుల్లో నీటి సరఫరా సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని, పార్క్ లలో గ్యాప్ ప్లాంటేషన్ చేపట్టాలని కొత్తగా నిర్మించిన పార్కుల్లో ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేసేలా చూస్తూ వాకర్స్ అసోసియేషన్స్ వారి సహకారంతో పార్కు లు సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలని అన్నారు. వివిధ రకాల కారణాలతో పార్క్ లలో పడిపోయిన, దెబ్బతిన్న గోడలు తదితర సివిల్ పనులను గుర్తించి వాటి పునరుద్ధరణకు అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు. సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ )కింద షాపింగ్ మాల్స్ ఇండస్ట్రీస్ వారి ఆర్థిక సహకారంతో పనులు పనులు పూర్తి చేసేలా చూడాలని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జీ టి) వారి ఆదేశం మేరకు కోట చెరువు ప్రాంతంలో గ్రీనరీ ఏర్పాటు చేయడానికి రెండు వరుసల్లో మొక్కలను నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు రమేష్, లక్ష్మిరెడ్డి తో పాటు ఈఈ మహేందర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి, అశ్విని, అనూహ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు కోటలో విద్యార్థుల సందడి

* కాకతీయుల ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించిన గైడ్ రవి



**వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):** కాకతీయ సామ్రాజ్యమైన ఖిలా వరంగల్ కోటను మంగళవారం నగరానికి చెందిన మాస్టర్ జి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సందర్శించారు. స్వయంభు దేవాలయం, కళా తోరణాలను చూసి రాతి మట్టి కోటల అందాలను తిలకించారు. పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ విద్యార్థులకు ఖిలా వరంగల్ కళాఖండాల గూర్చి చక్కగా వివరించారు. నాటి కాకతీయుల వైభవాన్ని పిల్లలకు ప్రత్యక్షంగా చూపించారు. పిల్లలంతా సంతోషంగా కేరింతలతో ఓరుగల్లు కోటలో గడిపారు. ఈ సందర్భంగా కాకతీయుల చరిత్రను చక్కగా వివరించిన పర్యాటకశాఖ గైడ్ రవి యాదవ్ కు వారంతా ధన్యవాదాలు తెలిపారు.

## దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ కు ఘన నివాళి

**వరంగల్ సిటీ, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):** దివంగత మాజీ భారత ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ సంతాప దినాలలో భాగంగా గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని దూడయ్య ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని తూర్పు కోట హనుమాన్ సెంటర్ లో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పతనావస్థలో ఉన్నప్పుడు వారి సంస్కరణలతో నాడు అభివృద్ధి పథంలో నడిపిన మహా నేత అని, తెలంగాణ ఆవిర్భావానికి మూలకర్త, అమరుల త్యాగానికి స్పందించి రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన నేత అని కొనియాడారు. వారి పరిపాలన దక్షత దేశ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు బెడదా వీరన్న, సంగరాబోయిన చందర్, బోలుగొడ్డు శ్రీనివాస్, అల్లం కేశవరాజు, షబ్బీర్, రాంబాబు, మైదం లత, మీడుదుల రాణి, గిరి, రఘు, బోలేషా, శ్రీనివాస్, రాజు, కుమార్,శివ, శివాజీ లతో తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అల్లేపు శ్యామ్ సుందర్



**సంగెం,(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా&సంగెం మండల ప్రజలకు నాయకులకు అధికారులకు యువతకు వరంగల్ జిల్లా బిసి బహుజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లేపు శ్యామ్ సుందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని,మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు.2025వ సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని, ఆకాంక్ష లు,లక్ష్యాలు,విజయాలు సాధించాలన్నారు. యువకులు ఒక లక్షాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు.

## సిపిఎం నేత బాణాల రాజయ్యను పరామర్శ



**మరిపెడ,డిసెంబర్31(ప్రజాజ్యోతి)** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల సిపిఎం నాయకులు బాణాల రాజన్న మనుమడు కుమారుని కొడుకు బాణాల సాత్విక్ (3) డిసెంబర్ 30న హైదరాబాదులో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే సిపిఎం నాయకులు హుటా హుటిన తాళ్ల ఉకల్ గ్రామంలోని మృదేహాన్ని సందర్శించారు. వారి కుటుంబానికి ప్రగాడ సంతాపం సానుభూతిని వ్యక్తం చేసి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా చిన్నారికి నివాళులర్పించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,మండల నాయకులు జిన్నా లచ్చన్న, కందాల రమేష్, బోడ పట్ల రాజశేఖర్,అల్లి శ్రీనివాస్ రెడ్డి,నందిపాటి వెంకన్న,షరీఫ్, తాటికొండ అనంత చారి,పుల్లూరి దేవయ్య,బాణాల ఎల్లయ్య,దొంతు సోమయ్య, మమత, శైలజ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం



**రాయపర్తి, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి.** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల రాయపర్తి లో చదువుతున్న విద్యార్థులు కీర్తన ,ప్రసన్న,రిషిత,శృతి, వైష్ణవి తేజ, సంధ్య,సుమలు స్టేట్ లెవెల్ హాండ్ బాల్ సిఎం కప్ లో సిల్వర్ మెడల్ సాధించారు.అందుకు గాను కోచ్ సరస్వతి ని మరియూ విద్యార్థులను మంగళ వారం అభినందించిన ప్రిన్సిపాల్ సరిత మరియు కళాశాల అధ్యాపకుల బృందం.

## డ్రం సీడర్ ద్వారా దమ్ము చేసి వరి విత్తే విధానంపై రైతులకు అవగాహన



**రాయపర్తి, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి.** కాట్రపల్లి గ్రామం రాయపర్తి మండలంలో మంగళవారం డ్రమ్ సీడర్ ద్వారా దమ్ము చేసి నేరుగా వరి విత్తే విధానాన్ని క్షేత్రస్థాయి ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అని మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం తెలిపారు. ఈ పద్ధతి ద్వారా 12కి/ఎకరం విత్తన మోతాదు ,కూలీల కొరత అధిగమించవచ్చు,పంట కోత ముందుగానే వస్తుంది, దాని వల్ల రెండవ పంట కూడా 7-10 రోజుల ముందు వితుకోవచ్,ఈ పద్ధతి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం క్షేత్ర స్థాయి పద్ధతి ద్వారా రైతులకు అవగాహన కలిపిచండం జరిగింది ,ఈ కార్యక్రమంలో లోఏ.ఈ.ఓ పసరగొండ మనస్విని రైతులు కడు దురి నరేష్, బూడిద రవి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు రాజ్యాంగం కల్పించిన హక్కు

*అబ్బాయిపాలెం గ్రామ సభలో తహసీల్దార్ సైదులు



**మరిపెడ,డిసెంబర్31(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం పౌరుల హక్కు అని,భారత రాజ్యాంగంలో పౌరుల కోసం బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు రూపొందించాలని మరిపెడ తాసిల్దార్ డీ సైదులు అన్నారు.)మంగళవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ఆధ్వర్యంలో మరిపెడ మండలం అబ్బయిపాలెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంపై పౌరులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చదువు లేక ప్రభుత్వ పథకాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగంలో పౌరుల కోసం పొందుపరచిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని తెలియజేశారు.అవసరాలను అర్జీ రూపంలో తీసుకొని వస్తే చట్టపరిధిలో న్యాయం చేస్తామన్నారు. ప్రతి ఒక్క మనిషికి రాజ్యాంగపరంగా జీవించే హక్కు ఉందని ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఆర్ శరత్ చంద్ర, ఏఎస్ఐ- హనుమంతు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ల అధ్యక్షులు గుర్రాల రాములు,అబ్బాయి పాలెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారి చేతి వాటం

**మహాముత్తారం,డిసెంబర్ 31. ప్రజాజ్యోతి** ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించడానికి డబ్బులు వసూలు చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని భాదితులు మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాస్కు పిర్యాదు చేశారు.భాదితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దౌత్ పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన అధికారి ప్రసాద్ ఒక్కొక్క కుటుంబం నుండి 500 రూపాయల చొప్పున వసూలు చేశాడని భాదితులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సర్వే చేపిస్తే ప్రజల నుండి డబ్బులు వసూలు చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని భాదితులు ఎంపీడీఓ శ్రీనివాస్కు పిర్యాదు చేశారు.పిర్యాదు చేసిన వారిలో అలాం సమ్మక్క తదండ్ల రజిత పెరం సునీత పొడెం రాజక్క తడండ్ల లక్ష్మీ కొప్పుల రామక్క తడండ్ల రజిత తడండ్ల మల్లమ్మ కుడిమేత మల్లక్క తడండ్ల పోషమ్మలు ఉన్నారు.



## ఐ ఎన్ టి ఎస్ ఓ లెవెల్ -1 ఫలితాలలో శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ విద్యార్థుల ప్రభంజనం

**చివ్వెంల డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి):**
చివ్వెంల మండలం ఉండ్రుగొండ గ్రామ సమీపంలోని శ్రీ స్వామి నారాయణ గురుకుల్ స్కూల్ విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్







పరీక్షల్లో 478 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది.ఇందులో 3 వతరగతి నుండి 50 మంది విద్యార్థులు నాలుగవ తరగతి నుండి 92 మంది విద్యార్థులు,ఐదవ తరగతి నుండి 91 మంది విద్యార్థులు,ఆరవ తరగతి నుండి 72 మంది విద్యార్థులు,ఏడవ తరగతి నుండి 53 మంది విద్యార్థులు,ఎనిమిదవ తరగతి నుండి 50 మంది విద్యార్థులు,తొమ్మిదవ తరగతి నుండి 70 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది.ఇందులో సబ్జెక్టుల వారీగా ఎం టి ఎస్ ఓ లో 147 మంది జి టి ఎస్ ఓ లో 147మంది ఎస్ టి ఎస్ ఓ లో 106 మంది,ఈ టి ఎస్ ఓ 74 మంది,ఏ టి ఎస్ ఓ లో 04 ఎంపిక కావడం జరిగింది.మొత్తం గా 478 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు.ఎంపికైన విద్యార్థుల%శీ%దరినీ పూజ్య మంత్ర స్వరూప్ దాస్ జి స్వామీజీ,పాఠశాల డైరెక్టర్ హార్దిక్,ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆనంద్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.ఎవరికి సాధ్యం కాని విధంగా స్థాపించిన మూడు సంవత్సరాల లోనే ఇంతటి అద్భుత ఫలితాలను సాధిస్తున్న శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యమును విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఉపాధి పనుల ప్రణాళికలు సిద్ధం చేయండి: ఎంపీడీవో

**నడిగూడెం, డిసెంబర్ 31 ,ప్రజా జ్యోతి:**
మండలంలోని గ్రామాలలో 5 నెలల కాల పరిమితికి చేపట్టే ఉపాధి హామీ పనుల ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ అన్నారు. మంగళవారం



నడిగూడెం లో ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఉపాధి హామీ పనుల నిర్వహణలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ శ్రీనివాసరావు, ఈసీ శ్రీనివాస్,ఉపాధి సిబ్బంది సురేష్, కృష్ణ, విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## పౌర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

### ఎస్సై జి అజయ్ కుమార్.

**నడిగూడెం, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:**
పౌర హక్కులకు భంగం కలిగించకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉ



న్నదని నడిగూడెం యస్ఐ జి. అజయ్ కుమార్ అన్నారు.మంగళవారం నడిగూడెం గ్రామంలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ జి అజయ్ కుమార్, ఏపిఎం రామలక్ష్మి,ఇంచార్జ్ ఆర్ఐ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీను,విద్యుత్ లైన్ మెన్ కాసాని శ్రీను, పిఎస్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, అంగన్వాడీ టీచర్లు స్వర్ణ కుమారి, కొండలమ్మ,శకుంతల, సవిత, కవిత,ఆశా కార్యకర్తలు లక్ష్మి, సునీత, సైదా, గ్రామ ప్రజలు, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

**నడిగూడెం, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:**
మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం 16వ రోజు పూజలో భాగంగా నాయక్ నం వ్రు ర న్క రి ం చ ు కొ ని గోదాదేవి అమ్మవారికి ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ



మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జనవరి 14న గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస పూజలు ముగిస్తాయని పూజారి తెలిపారు.





# దేవలమ్మ నాగారంలో వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

**జనవరి 7 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**ఐదు రోజుల పాటు కొనసాగింపు**

**శ్రీ ఆది మహా విష్ణు దేవాలయం కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి**

**చౌటుప్పల్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి ) :**
చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం శ్రీ ఆది మహా విష్ణు దేవస్థానం 9వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది.ఏటా బ్రహ్మోత్సవాలు ఇక్కడ కనుల పండువగా నిర్వహిస్తారు. ఈనెల 7 నుంచి 11వ తేదీ వరకు కొనసాగే బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని పచ్చటి తోరణాలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయామానంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలకు హైదరాబాద్ తో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా, ఇబ్రహీంపట్నం, తదితర మండలాలు, జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ ఆదిమావిష్ణు స్వామి దేవస్థానం వద్ద బ్రహ్మోత్సవాలు, జాతర ఎగ్జిబిషన్‌ను తలపిస్తోంది.ఐదు రోజుల పాటు కొనసాగే ఉత్సవాల కోసం నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల వివరాలను ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, అర్చకుడు శ్రీనివాస్ శర్మ వివరించారు.

**ప్రతిష్టా కార్యక్రమాల వివరాలు**

జనవరి 7న సాయంత్రం 7గం. లకు అంకురార్పణ,
8 న ఉదయం అగ్నిప్రతిష్ట, సాయంత్రం 6.30ని. ల కు ధ్వజారోహణం
9న ప్రతిష్ట హోమములు, సాయంత్రం మహా సుదర్శన్ హోమం.
10 న వైకుంఠ ఏకాదశి ఉదయం 8.12ని. లకు రాజగోపుర శిఖర ప్రతిష్ట, ఉదయం 11గం. స్వామివారి ఎదురుకోళ్లు. మధ్య : అభిజిత్ ముహూర్తంలో (12.4ని. నుండి ) స్వామివారి కళ్యాణోత్సవం.
11 న ఉదయం 8.30ని. మహాపూర్ణాహుతి, చక్ర తీర్థం, స్వామివారి వేద సభ కార్యక్రమాలు ఉ ంటాయని వెల్లడించారు.



### ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నాం

**చైర్మన్ వరకాంతం జంగారెడ్డి**

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, శు క్రవారం ఉదయం 6 గంటల నుంచి ఆలయంలో ఉత్తర ద్వారా స్వామివార్ల దర్శనం కల్పిస్తున్నామని శ్రీ అది మహా విష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక స్వయంభు శ్రీ ఆది మహా విష్ణు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఆకట్టుకున్న ముందస్తు నూతన సంవత్సర వేడుకలు..

**నడిగూడెం ,డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:**
నూతన సంవత్సరాన్ని ఆస్వాదిస్తూ నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 2025 ఆకారంలో నిర్వహించిన ప్రదర్శన



ఆకట్టుకుంది విద్యార్థులు ఈ సందర్భంగా కేకులు కత్తిరించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన కరస్పాండెంట్ బుస్సా మహేష్ లు మాట్లాడుతూ విద్యార్థులు నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలు ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలన్నారు ఆనందోత్సవాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు అనంతరం విద్యార్థులు మిఠాయిలు



పంచుకున్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి రమ్య జ్యోతి మల్లిక రజియా దీన నాగమణి త్రివేణి వీరయ్య సైదులు హర్ష రాంబాబు పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్యం పై ప్రజలకు మరింత నమ్మకం కలిగించండి..!

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

- మిర్యాలగూడ మండలంలో పలు ప్రభుత్వ ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీ
- ఆలగడప పిహెచ్సి డాక్టర్ మొయిన్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ గీతావాణిలపై ఆగ్రహం
- వైద్య సేవలో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని హెచ్చరిక
- ప్రభుత్వ వైద్యంపై, సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలంటూ ఆదేశం
- ప్రభుత్వ వైద్యం కోసం వచ్చే వారిని ప్రైవేట్ కి మళ్ళించే వారిపై నిఘా
- ఆస్పత్రి భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని , సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం

**మిర్యాలగూడ, డిసెంబర్ 31,( ప్రజాజ్యోతి ):**
ప్రభుత్వ వైద్యం, సేవల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించేలా వైద్యులు, సిబ్బంది పని చేయాలని, అలసత్వం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రి, ప్రకాష్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆలగడప పీహెచ్సీ కి చేరుకున్న కలెక్టర్ రికార్డులను పరిశీలించారు. గత ఆరు నెలల్లో నిర్వహించిన ప్రసవాలు, ఇన్ పేషెంట్లు, మాతా శిశు మరణాల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండటం, ప్రజలు వీధి కుక్కల బారిన పడి గాయాల పాలు కావటం, సకాలంలో చర్యలు చేపట్టకపోవడంపై పిహెచ్సి డాక్టర్ మోయిన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ గీతవాణి లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన మిర్యాలగూడ ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండటం, మాతా శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం పై మండిపడ్డారు. ఈ ప్రాంతంలో ఇన్ని ప్రభుత్వ వైద్యశాలలు ఉన్నప్పటికీ ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను, ఆర్ఎంపీలను ఆశ్రయించడం బాధాకరమన్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్యం కాదని ప్రైవేట్ ఆస్పత్రులను ఎందుకు ఆశ్రయిస్తున్నారని ప్రశ్నించారు. వైద్య సేవల్లో లోపం ఉండటం వలన అలా జరుగుతుందని వైద్యులు,సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక వైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రధాన రహదారిలో ఇరుకైన గదుల్లో ఆస్పత్రి నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ ఇంకా నిర్మాణం ఎందుకు చేపట్టలేదని ఈ ఈ ని, కాంట్రాక్టర్ను ప్రశ్నించారు. వెంటనే పట్టణ పిహెచ్సి భవన నిర్మాణాన్ని, ఎన్ఎస్పి క్యాంప్ లోని యు పి హెచ్ సి నిర్మాణాన్ని వెంటనే చేపట్టవలసిందిగా ఆదేశించారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. అటుపైన మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి కి చేరుకున్న కలెక్టర్ జనరల్ వార్డు ను, లేబర్ రూము ను తనిఖీ చేశారు. పేషంట్లను వైద్య సేవలు,సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాలు, ఇతర వైద్య సేవలపై ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరద్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 400 డెలివరీలు నిర్వహించే సామర్థ్యం ఉన్న ఏరియా ఆసుపత్రిలో కేవలం 100 డెలివరీ లే అవుతున్నాయని, రోగులు వ్యాధి ముదిరిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారని ప్రజల్లో ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించడంలో అధికారులు వైద్య సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అధునాతన 108 అంబులెన్స్ వాహనాలు అందించడం జరిగిందని, వాటిని పేద రోగులకు మాత్రమే ఏర్పాటు చేయాలని, అలాకాకుండా ప్రైవేట్ కు పంపి పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్యూటీ టైం లో వైద్యులందరూ అందుబాటులో ఉ ండాలని ఆదేశించారు అవసరమైతే బయోమెట్రిక్ విధానం కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. మాతా శిశు మరణాలు, ప్రసవాల పట్ల, ప్రభుత్వం కల్పించే వివిధ వైద్య సేవల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా వైద్య అధికారులు, వైద్యులు,సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ లాంటి అభివృద్ధి చెందిన ప్రాంతంలోనే పరిస్థితి ఇలా ఉంటే మారుమూల ప్రాంతాల పరిస్థితి ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారిని కొందరు ప్రైవేట్ ఆస్పత్రులకు మళ్లిస్తున్నారని వారిపై నిఘా వుంచి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషగిరి శర్మ, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా పంచాయితీ అధికారిగా వెంకయ్య..!

### రేపు బాధ్యతలు తీసుకునే అవకాశం

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నల్లగొండ జిల్లా పంచాయతీ అధికారిగా మేడ్చల్ మల్కాజ్ గిరి డిపిఓ వెంకయ్య ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం నల్లగొండ జిల్లా డిపిఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మురళికి ఇంకా ఎక్కడ పోస్టింగ్ ఇవ్వనట్లు తెలిసింది. నల్లగొండ జిల్లా పంచాయతీ అధికారిగా కాశ మురళి గత ఫిబ్రవరి 14వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. దాదాపు పది నెలల పాటు విధులు నిర్వహించిన మురళి పనుల్లో జాప్యం చేస్తూ, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇస్తూ, ఎవరికి అందుబాటులో ఉండకుండా ఇష్టారీతిగా ప్రవర్తించాడని పలువురు అధికారులు, డిపిఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు.. ఇలా ప్రతి ఒక్కరు ఆరోపిస్తున్నారు. కాగా నూతన డిపిఓ వెంకయ్య గురువారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.కాగా నూతన డిపిఓ వెంకయ్య, ప్రస్తుత నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాటి ములుగు జిల్లాలో కలిసి పని చేశారని, వెంకయ్య పనితీరు బాగుంటుందని జిల్లా కలెక్టర్ కావాలనే వెంకయ్యను నల్గొండ జిల్లాకు తీసుకు వస్తున్నట్లు పలువురు అధికారులు పేర్కొన్నారు.

- **బదిలీకి అంతర్గత విషయాలే కారణమా..?**

డిపిఓగా మురళీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి విధుల్లో నిర్లక్ష్యం కనబరచడం, ఇష్ట రీతిగా ప్రవర్తించడమే బదిలీకి కారణమని పలువురు పంచాయతీ కార్యాలయ సిబ్బంది పేర్కొంటున్నారు. తనిఖీలు సరిగా చేయకపోవడమే కాకుండా, బాధ్యతలు స్వీకరించిన 20 రోజులకే పన్నుల వసూలు టార్గెట్ పేరుతో లక్ష్యం పూర్తి కాలేదని నల్లగొండ జిల్లాలో ఉన్న 844 గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీలకు మెమోలను జారీ చేశారు. అందులోనూ పూర్తి చేసిన వారికి కూడా మెమోలు జారీ చేయడం మరొక విశేషం. దీంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అంతేకాకుండా (పి ఎఫ్ ఎం ఎస్) పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టం డిజిటల్ కీ, (ఎస్ ఎఫ్ సి) స్టేట్ ఫైనాన్షియల్ ఫండ్ నిధుల నుండి డబ్బులు డ్రా చేసుకోవడానికి స్పెస్మెన్ సిగ్నేచర్లు ఇవ్వకుండా పనులు చేయాలంటూ పంచాయతీ కార్యదర్శులను తీవ్రస్థాయిలో ఒత్తిడి చేశారు. డిజిటల్ కి కోసం 1500 రూపాయలు ఖర్చు అయితే 5000 రూపాయలు వసూలు చేసినట్లు పంచాయతీ కార్యదర్శులు అప్పట్లో ఆరోపించారు. సెలవు దినాలు, పండగ రోజులలో స్పెషల్ డ్రైవ్ ల పేరుతో ఒత్తిడి చేశాడనే ఆరోపణలు కూడా ఉ న్నాయి. ఈ మధ్య కాలంలో అక్రమంగా చేపట్టిన బదిలీలు, ఇవే కాకుండా ఇటీవల అంతర్గతంగా జరిగిన ఓ సంఘటన కూడా బదిలీకి కారణమని జిల్లా పంచాయతీ కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## నడిగూడెంలో శరవేగంగా ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణ పనులు

**నడిగూడెం, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:**
నడిగూడెం మండల కేంద్రంలో దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వీలైనంత త్వరగా విగ్రహ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని నిర్మాణ కమిటీ సభ్యులు దేవరంగుల వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరంగుల దుర్గారావు, పల్లపు సాయి, దేవరంగుల అరవింద్ పాల్గొన్నారు..



## కామారెడ్డి డిఎస్పి నాగేశ్వరరావు బదిలీ..



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):** కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్ రావు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ ఉత్తర్వులు వచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 20న కామారెడ్డి డిఎస్పీగా నాగేశ్వర్ రావు బాధ్యతలు చేపట్టారు. 10 నెలల పాటు ఆయన కామారెడ్డిలో విధులు నిర్వర్తించారు. నాగేశ్వర్ రావు జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పోస్టింగ్ ఎక్కడ ఇస్తారనేది తెలియరాలేదు. అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి కామారెడ్డి డిఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించినట్లు సమాచారం.

## 22వ రోజు కు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** సమగ్ర శిక్షా ఉద్యోగులు రోజుకో రీతిలో తమ నిరసన తెలుపుతున్నారు. నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. 22వ రోజు నిరసనకు తపస్ ఉపాధ్యాయ సంఘం, బీవీఎం విద్యార్థి సంఘు నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి, శ్రీధర్ రాములు, కాళిదాసు, శైలజ, సంతోష్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేసే వారిపై చర్యలు, మైన్స్ ఏడి నగేష్



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):** అనుమతులు లేకుండా తవ్వి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని మైన్స్ ఏడీ నగేష్ హెచ్చరించారు. నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులో అక్రమంగా మొరం తవ్విన గుట్టలను పరిశీలించారు. గుట్ట తవ్వకాలు జరగకుండా గట్టినిఘా ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ సాయిలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట రుణం ఇవ్వకుంటే రణమే, మహిళ రైతు ఆవేదన

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి);** పంట రుణం ఇవ్వకుంటే రణమే, మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ పంట రుణం ఇవ్వడంలేదని ఓ మహిళా రైతు సొసైటీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నస్రుల్లాబాద్ మండలం బొప్పస్ పల్లి తండాకు చెందిన అంజు బాయి తనకు పంట రుణాలు ఇవ్వడం లేదని బైరాపూర్ సొసైటీ ముందు బైఠాయించి నిరసన తెలిపింది. రుణమాఫీ అయినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసింది. రుణం ఇవ్వకుంటే సొసైటీ ముందు ఆత్మహత్య చేసుకుంటానని వాపోయింది.

## డంపింగ్ యార్డులో చెత్తను తొలిగించిన అధికారులు

-ప్రజాజ్యోతి కథనానికి స్పందన




**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని రామాలయం పక్కనగల ప్రధాన రహదారిని ఆనుకోని వదల్పర్తి గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు పక్కనే ఉన్న చెత్తను అధికారులు తొలిగించారు సోమవారం ప్రజాజ్యోతి పత్రికలో భరించలేని కంపు కొడుతోంది.. పట్టించుకోండి సారు! అనే శీర్షికతో ప్రచురమైన కథనానికి అధికారులు స్పందించారు మంగళవారం వదలపర్తి రోడ్డులో భారీగా పేరుకు పోయిన చెత్తచెదారాన్నిసిబ్బందితో తొలిగించినట్లు ఎంపీడీఓ ప్రభాకర్ చారీ తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:నిజామాబాద్, డిసెంబర్ 31 :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. మోపాల్ మండల కేంద్రంతో పాటు కులాస్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఇప్పటి వరకు ఎంత మంది దరఖాస్తుదారుల వివరాలను సర్వే యాప్ లో అప్లోడ్ చేశారు, ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయని వివరాలు ఆరా తీశారు. దరఖాస్తుదారుల వృత్తికి సంబంధించి యాప్ లో కొత్తగా చేర్చిన అప్షన్లు వస్తున్నాయా? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు దృష్టికి వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు.

అర్హత కలి గిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, సర్వే ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట మోపాల్ తహశీల్దార్ రామేశ్వర్, ఎంపీడీఓ మోహన్, ఎంపీఓ కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హన్మాన్ రాజ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఎఫెక్ట్ కామారెడ్డి డి.ఎస్.పి బదిలీ!




**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి);** కామారెడ్డి డిఎస్పీ నాగేశ్వర్ రావు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ ఉత్తర్వులు వచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 20 నా కామారెడ్డి డిఎస్పీగా నాగేశ్వర్ రావు బాధ్యతలు చేపట్టారు. 10 నెలల పాటు ఆయన ఇక్కడ విధులు నిర్వర్తించారు. అయితే విధి నిర్వహణలో డిఎస్పీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారన్న ఆరోపణలున్నాయి. ఇటీవల బిక్కనూర్ మండలంలో ఫోక్సో కేసులో విచారణ అధికారిగా కామారెడ్డి డిఎస్పీని కాకుండా ఎల్లారెడ్డి డిఎస్పీకి అప్పగించారని ప్రచారం సాగింది. వీటితో పాటు డిఎస్పీ మాట తీరు కూడా సరిగా ఉండదని తెలుస్తోంది. ఇటీవల ఓ జర్నలిస్టు పట్ల దురుసుగా మాట్లాడిన విషయంపై తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్, NUJ (I) జిల్లా నాయకులు అధ్యక్షుడు వేణు జిల్లా అడిషనల్ ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం కూడా డిఎస్పీ బదిలీకి కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం డిఎస్పీని జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి పోస్టింగ్ ఎక్కడ ఇస్తారనేది ఇంకా తెలియరాలేదు. అయితే అడిషనల్ ఎస్పీగా కొత్తగా వచ్చిన చైతన్య రెడ్డి కామారెడ్డి డిఎస్పీగా వ్యవహరించనున్నట్టు సమాచారం.

## పౌర హక్కుల దినోత్సవాన్ని వినియోగించుకోవాలి

-నాగిరెడ్డిపేట్ మండల గిర్దావర్ మహమ్మద్



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్31(ప్రజాజ్యోతి):** ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ఒక్కోనెలలో ఒక్కో గ్రామంలో నిర్వహిస్తున్నట్లు నాగిరెడ్డిపేట్ మండల గిర్దావర్ మహమ్మద్ తెలిపారు. మంగళవారం గోలిలింగాల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంను రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్,పోలీసు డిపార్ట్మెంట్ల ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి వినియోగించుకొవాలని ఇతరుల నుండి ఏవైనా హక్కులకు భంగం కలిగించిన,కుల వివక్ష చూయించిన తక్షణమే ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ రాములు ,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి



**బిక్కనూర్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)** సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని బిక్కనూర్ మండల కేంద్రంలోని విద్యుత్ (ఎన్ పి డి సి ఎల్ ) కార్యాలయంలో ఏఈ కి సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005 లో సమాచార హక్కు చట్టం అమలయితే నేటి వరకు సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు . ఆయన వెంట ప్రతినిధి కర్రోల రాజు ఉన్నారు. సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు.

## పౌర హక్కుల దినోత్సవాన్ని వినియోగించుకోవాలి

* బిక్కనూరు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య



**బిక్కనూర్ డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండలంలోని జంగంపల్లి గ్రామంలో గ్రామసభకులాల పేరు చెప్పి వివక్షకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ జగదీష్ అన్నారు. సివిల్ రైట్స్ డే సందర్భంగా మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఐక్యమత్యంతో కలిసిమెలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ బాలయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్, ఎక్స్ సర్పంచ్ రాజు, ఎక్స్ ఎన్ పి టి సి రామస్వామి, అంబేద్కర్ సంఘ సభ్యులు,అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్లూరి శివలింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఇందిరమ్మ ఇంటింటి సర్వే

**బిక్కనూర్ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)** బిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక ఇంటింటికి తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాలు సేకరిస్తున్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో 100% ఇందిరమ్మ ఇళ్లు సర్వే పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. ఇప్పటివరకు గ్రామంలో 80% సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు.



## గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు, కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మృతుని వయసు 45 సంవత్సరంలోపు ఉంటుందని, అనారోగ్యం వల్ల గాని, లేదా మరేదైనా కారణం వల్ల గాని స్పృహ కోల్పోయి ఉండగా, వైద్య సహాయం కొరకు కామారెడ్డి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించి చూడగా, చికిత్స పొందుతూ మరణించినట్లు. ఈ వ్యక్తి గత కొన్ని రోజుల నుండి బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలలో భిక్షాటన చేస్తూ తిరుగుతూ, అక్కడే ఉండేవాడని స్థానికులు చెపుతున్నారు.ఆచూకీ తెలిసిన వారు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ 8712686145,8712666242 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

* నారాయణఖేడ్ ఎక్సైజ్ సీఐ రఘునాథ్ రెడ్డి



**నారాయణఖేడ్:** కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న సమయంలో నారాయ ణఖేడ్ పట్టణం శివారులోని పోలీస్ సిబ్బంది తనిఖీ చేస్తుండగా అక్రమ మద్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రఘునాథరెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన కల్లేపల్లి రవికుమార్ నూతన సంవత్సరం వేడుకల కోసం బీదర్ నుంచి 12 లీటర్ల మద్యం బాటిల్ తరలిస్తుండగా పట్టణంలోని ఎక్సైజ్ సిబ్బంది తనకి చేస్తుండగా పట్టుబట్టాడు. అనంతరం ఎక్సైజ్ సీఐ మాట్లా డుతూ అక్రమ మద్యం ఎవరు తరలించిన వారి పైన చట్టరీత్యా చర్యలు చేపడతామని తెలిపా రు. మద్యం బాటిల్ నీ స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు కుమారస్వామి, పవన్ కుమార్, వాయిదుద్దీన్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పీఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**రెంజల్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున పిఆర్టియు క్యాలెండర్ ను ఎంపీడీవో వెంకటెష్ జాదవ్, ఎమ్మార్వో శ్రవణ్ కుమార్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని విద్యా వ్యవస్థ ఆ పనితీరు బాగుందని అలాగే విద్యా వ్యవస్థ ను మరింత ముందుకు తీసుకుపోవడానికి మండల విద్య వ్యవస్థ మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్,ఎంఈఓ ఆంజనేయులు, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శంకర్,మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,నరసింహారెడ్డి, కృష్ణ,నాందేవ్, శంకర్, రఫిక్, వినోద్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి ఎంపీడీవో



**రెంజల్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని నీలా గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను మంగళవారం రోజున ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని పాఠశాల సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శంకర్ పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పకడ్బందిగా నిర్వహించాలి



**రెంజల్, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని నీల గ్రామంలో పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో అర్హులైనటువంటి నిరుపేదలను గుర్తించాలని సర్వేలో ఏలాంటి తప్పు దోవలకు తావు లేకుండా క్రమశిక్షణతో పూర్తి చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

* ఎంపీడీఓ ప్రభాకర్ చారీ



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ప్రభాకర్ చారీ అన్నారు.మంగళవారం తాండూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎలాంటి పొరపాట్లు లేకుండా యాప్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు.మండలంలో ఇప్పటివరకు 75 శాతం సర్వే పూర్తయిందని ప్రభుత్వ ఆదేశానుసారం ఆయా గ్రామ పంచాయితీలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జనవరి 03 తేదీవరకు పూర్తి చేయాలనీ పంచాయితీ కార్యదర్శులకు ఆదేశించారు.ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి బాల్ రాజ్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య ఉన్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

* సిఐ రంగాకృష్ణ గౌడ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 31;** ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తూప్రాన్ సిఐ రంగాకృష్ణ గౌడ్,మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ,,సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# గడువు తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి

* నిన్నటి వరకు జిల్లాలో 72 % సర్వే పూర్తి
* మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం (ప్రజాజ్యోతి )** ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను జిల్లా పాలన అధికారి రాహుల్ రాజ్.స్వయంగా నమోదు చేశారు. కుల్చారం మండల పరిధి లో చిన్న ఘన్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్న తీరును మంగళవారం జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వా రి సర్వే ఇంటింటి కి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తు న్న వివారాలు సంబంధిత డాక్యుమెంట్ల ను సేకరించి మొబైల్ యాప్ ద్వారా అడుగుతున్న అన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సర్వేలో మూడు ఫోటోలు తీసుకోవడం జరుగుతుంది ఒకటి ఇంటి యజమాని, రెండవది ఇంటిలోపల, మూడవది ఇంటిబయట. సర్వేయర్ సరిగా ఇంటిలోపల ఫొటో సరిగా తీయకపోవడం తో స్వయంగా జిల్లా పాలనాధికారి ఫొటో తీసి వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లా లో ఒక లక్ష 91 వేల దరఖాస్తులు ప్రజాపాలన పెట్టుకోవడం జరిగిందనీ, నిన్నటి వరకు72% శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగితా 38% గడువు తేదీలోపు పూర్తి చేయాలనీ సంబంధిత ఎంపీడీవో లు, ప్రత్యేక అధికారులు, నిర్దేశం చేసి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సర్వేను సర్వేయర్ లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు తీసుకోవాలని, ఇందిరమ్మ కమిటి సభ్యులు తప్పకుండా ఈ సర్వేలో పాల్గొనాలని, సర్వేకు సంబంధించిన ప్రతి అవసరం ఉన్న డాక్యుమెంట్లను ఇంటి సభ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలని అన్నారు.

**అలాగే మున్సిపాలిటీల్లో కూడా ఈ సర్వే పూర్తి చేయాలనీ ఆదేశించారు.**

సర్వే అనంతరం ఐదు శాతం ఎంపీడీవో లు మున్సిపల్ కమిషనర్ లు సూపర్ చెక్ చేయడం జరుగుతుందని, సర్వే లో పేరు , వివరాలు, ఫొటో, తదితర సరిగా ఉందా లేదా చెక్ చేసిన తరువాత ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి విడతలో, రెండో విడత లో అర్హులు ఎంత మంది ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇల్లు మంజురయ్యే అవకాశం ఉంటుందని ఈ సర్వేకు మీరందరూ సహకరించాలని అన్నారు.ఇందిరమ్మ కమిటీ పంచాయతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలనీ అన్నారు.కుల్చారం మండలం గ్రామాలలో సందర్శించి ఇప్పటి వరకు ఎన్ని నమోదు చేశారని అడిగి తెలుసుకొని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, తొందరపాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా నమోదు చేయాలని మోబైల్ యాప్ లో నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి , ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్టరు అడుగగా, యాప్ స్పీడ్ గానే ఉందని, ఫోటోలు సేవ్ అవుతున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. యాప్ లో సమస్యల పరిష్కారానికి జిల్లాస్థాయిలో ఈడియం సందీప్ అడిగి సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట కుల్చారం ఎంపీడీవో కృష్ణవేణి, సర్వేయర్లు , పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రభుత్వం



* ప్రజా ప్రభుత్వం సంకల్పించిన సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇళ్లు
* అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ
* 4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేత
* కాంగ్రెస్ నేత అజ్జు యాదవ్

**చిన్నకోడూర్ ,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** మండల పరిధి చేర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే. రాష్ట్ర ముఖ్యమంత్రి పొన్నం ప్రభాకర్,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్దిపేట నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు. పాల్గొని సందర్శించారు .ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.ఈ పథకంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం సంకల్పించిన సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇళ్లు,వీటికి 4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అంగజేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల రాజు యాదవ్, గాలిపల్లి నర్సయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు భైరోజు రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నాల మల్లేశం,గాలిపల్లి యేసేఫ్,రాజబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పని చేసి నెలలు గడుస్తున్న వేతనాల కోసం ఎదురుచూపు

* ఉపాధి హామీ కూలీ ల గోడు
* డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



**రాయపోల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే నెలలు గడుస్తున్న కూలీలు వేతనం కోసం ఎదురుచూపులని మంగళవారం నాడు గజ్వేల్ మండల్ జాలిగామా గ్రామంలో పనిచేస్తున్న కూలీల మాటల్లో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. ఈ సందర్భంగా కూలీల తరఫున వేణు మాట్లాడుతూ నెలలు గడుస్తున్న చేసిన పనికి డబ్బులు రాక ఉపాధి హామీ పనికి వెళ్లడానికి కూలీలు నిరాహరిస్తున్నారన్నారు, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పెంచిన వేతనం 300 రూపాయలు పేరుకే తప్ప వచ్చిన దాఖలాలు లేవన్నారు.అప్పుడు ఇలా వచ్చాయో ఇప్పుడు కూడా 100 నుండి 150 రూపాయలు అది కూడా నెలలు గడుస్తున్నా క్రమంలో వస్తున్నాయి అన్నాడు, జాలిగామ గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం చాకలి లచ్చయ్య,శాతం రాములు గజ్వేల్ నుండి వస్తుండగా జాలిగాం రింగ్ రోడ్ నుండి పెద్దరపల్లి వరకు రోడ్డు పక్కన చెట్లు చుట్టూ గడ్డి చెకడం నర్సరీలో ఇతర పనులు చేసి సంవత్సరాలు గడుస్తున్న వారికి ఇంకా బకాయి పైసలు ఉన్నాయని వారి మాటల్లో వేణు దృష్టికి వచ్చిందన్నారు, ఆరు నెలల క్రితం నల్ల చెరువులో దాదాపు 100 మంది పైబడి చేసిన పనికి 120-130 రూపాయలు తప్ప మిగతా పైసలు ఇంకా కొంత మంది కూలీలకు మొత్తానికే రాని పరిస్థితి ఉందన్నాడు, దాదాపు గజ్వేల్ మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందన్నాడు కేంద్ర ప్రభుత్వం పెంచిన 300 రూపాయలు కూలీలకు వచ్చే విధంగా పెండింగ్ ఉన్న డబ్బులు యధావిధిగా వెంటనే పరిష్కరించాలని చేయాలని ప్రభుత్వానికి మండల స్థాయి అధికారులకు హెచ్చరించా రు, ఈ కార్యక్రమంలో కూలీలు రాజా లింగం గౌడ్,యాదగిరి, నరసమ్మ, లక్ష్మి, యాదవ, బీరవ్వ, పెంటయ్య, లచ్చయ్య, బాలయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దిశ చాలా కీలకం

* చేర్యాల సిఐ శ్రీను




**చేర్యాల ప్రజాజ్యోతి :** రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ & కాలేజ్ లో మంగళవారం విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు చేర్యాల సీఐ ఎల్. శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే స్థానిక పోలీసులకు, షీటీమ్స్ ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మనవి చందు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**జగదేవపూర్: 31డిసెంబర్(ప్రజాజ్యోతి)** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల సమస్య లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపి టిఎఫ్ మండల అధ్యక్షులు అక్కారం సత్త య్య, ప్రధాన కార్యదర్శి పోచయ్య, జిల్లా నా యకులు శంకర్ అన్నారు. మంగళవారం వా రు మాట్లాడుతూ గత ఇరవై రోజుల నుండి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగస్తులు సమ్మె చే యడం వల్ల కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు విద్య బోధన తరగతులు ఆగిపోయి నట్లు చెప్పారు. పరీక్షల సమయంలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని వివరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోకి ఇతర ప్రభుత్వ పాఠశాలల నుంచి రోజు కొంతమంది ఉపాధ్యాయులను పంపించడం వల్ల ఉపాధ్యాయులు అక్కడ ఇక్కడ న్యాయం చేయలేకపోతున్నారని వివరించారు.

# హెచ్1 యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా గాలి రమేశ్

**సిద్దిపేట,ప్రజాజ్యోతి:** తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ (హెచ్1) యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఎంపిహెచ్ఈఓ గాలి రమేష్ ను నియమిస్తూ మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన మహ్మద్ జాకీర్ హుస్సేన్ ఉద్యోగ విరమణ పొందడంతో రమేష్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో వైద్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, యూనియన్ సలహాదారులు భరత్ సత్యనారాయణ, సిరాజుద్దీన్, జిల్లా జనరల్ సెక్రెటరీ మహేందర్, ఉపాధ్యక్షులు నక్క రాములు, సంఘం నాయకులు సామ్రాజ్యం, రమాదేవి, రాజ్ కుమార్, లింగం గౌడ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక నియోజకవర్గ మేరు నూతన కమిటీ ఎన్నిక



**రాయపోల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి** దుబ్బాక నియోజక వర్గం మేరు నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా సంతోష్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, గౌతమ్, కార్యదర్శిగా జ్ఞానేశ్వర్, కోశాధికారిగా శ్రీనివాస్, సలహా దారులుగా లింగం, వెంకటేష్, తిరుపతి, చిత్తారి, రమేష్, విన య్, శ్రీనివాస్, సంతోష్, శరత్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడిపోయిన మేరు కులస్తులకు ప్రభుత్వం కుట్టు మిషన్లు ఏర్పాటు చేసి కులవృత్తిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు యూనిఫార్మ్స్ కుట్టే టెండర్లు మేర కులస్తులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దుబ్బాక నియోజకవర్గంలోని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# 25పైసల నానాలతో 2025వ సంవత్సర అద్భుత చిత్రం

* చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు
* 1000కి పైగా 1998 నాటి అరుదైన నాణాలు



**రాయపోల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి** గత 26 సంవత్సరాల క్రితం వాడిన నాణాలతో ఆంగ్ల సంవత్సరాలకి స్వాగతం పలుకుతూ 2025 సంవత్సరం చిత్రాన్ని వినూతన ఆలోచనకు శ్రీకారం చుట్టి 1998 సంవత్సరం అలనాటి 1000కి పైగా నాణాలు 25పైసలు (చారాణాలు) ఉపయోగించి 5అడుగుల పొడవుతో 2025 సంవత్సరాన్ని అత్య అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజుఈ సంధర్భంగా మాట్లాడుతూ ఈ ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు కూడా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో ఉన్నత శిఖరాలకు ఎదిగి అనుకున్న లక్ష్యం చేరుకోవాలన్నారు. భగవన్నామాన్ని స్మరించడం మరవొద్దన్నాడు.

# పేకాట స్థావరం పోలీసులు దాడి

**జగదేవపూర్:31డిసెంబర్(ప్రజాజ్యోతి)**పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేసి రూ. 80,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ చంద్రమోహన్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో కొంతమంది పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రాత్రి పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు పేకాటరాయళ్లను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. వారి నుండి రెండు బైకులు సెల్ ఫోన్ లను రూ. 80 వేల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు. అలాగే డ్రగ్స్, గంజాయి విక్రయిస్తే సమాచారం అందించాలని కోరారు.

# హౌసింగ్ పీడీగా మాణిక్యం భాధ్యతలు

జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించిన పీడీ



**మెదక్ (ప్రజాజ్యోతి )** డిసెంబర్ 31, టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పనిచేసి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ)గా మాణిక్యం పదోన్నతిపై జిల్లాకు వచ్చారు. మంగళవారం నాడు ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ డి ఈ యాదగిరి, ఏఈ విద్యాసాగర్, వర్క్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ,గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ఉన్నారు.

# ఉద్యోగులందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

☆ టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



**మెదక్ ( ప్రజాజ్యోతి )** జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులకు, అధికా రులకు, విశ్రాంత ఉద్యోగులకు ప్రజా ప్రతినిధులకు మరియు పట్టణ పుర ప్రముఖులకు టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సరంలో జిల్లా అన్ని వర్గాల ఉద్యోగులతో పాటు ప్రజలందరికీ వారి ఆకాంక్షలు ఆశయాలు నేరే విధంగా భగవంతుడు శక్తి సామర్థ్యాలు ప్రసాదిం చాలని ప్రధానంగా విద్యార్థులు వారు ఎంచుకున్న రంగాలలో లక్ష్యాన్ని సాధించే విధంగా ప్రయత్నాలు తీవ్రతరం చేయాలని, నిరుద్యోగులు ఉద్యోగ ప్రయత్నాలలో సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. నూత న సంవత్సర దినాన వారి వారి కుల మతాలకు చెందిన ఇష్టదైవాలను దర్శించి లేదా ప్రార్థించి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఆనం దంగా గడపాలని కోరారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి )** మెదక్ జిల్లా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే జిల్లా అధికారులు, మండల అధికారులు వాళ్ళ స్టాప్ మరియు వివిధ సంస్థల ప్రతినిధులు అందరు కూడా బొకేస్, స్వీట్స్, డ్రైఫ్రూట్స్ బాక్సెస్ బదులుగా బుక్స్ మరియు పెన్స్ తేవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అలా వచ్చిన బుక్స్ మరియు పెన్స్ లను అవసరం ఉన్న ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి ప్రతి ప్రభుత్వ అధికారి నిజాయితీగా, నిస్వార్థంగా కృషిచేసి ప్రజల మన్ననలు పొంది పారదర్శకమైన ప్రజాపాలనను అందించి ప్రజలకు చేరువ కావాలని సూచించారు.

# సెగ్మెంట్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్



**మెదక్ (ప్రజాజ్యోతి )** మెదక్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మం గళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంత మైన వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఒక్క సంవత్సరం కాంగ్రెస్ పరిపాలనలో ప్రజల సంతోషంగా ఉన్నారు

* కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైమన్

**నారాయణఖేడ్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అయినప్పటికీ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైమన్ తెలిపారు. మంగళవారం మనుర్ మండలంలోని ఎల్గోయ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సైమన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పరిపాలనలో దళితులు బడుగు బలహీన వర్గాలు ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని, రానున్న రోజులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, బడుగు బలహీనవర్గాల కోసం కష్టపడే నాయకుడు ఉన్నాడని అన్నారు, మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీనవర్గాల కోసం పని చేసే పార్టీ అని, ప్రతిపక్షం నాయకులు అప్పుడే ప్రజలకు రెచ్చగొడుతున్నారని, మా ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం అయినప్పటికీ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించమని తెలిపారు. ఇక ముందు ఇచ్చిన హామీలు అన్ని అమలు అయ్యే విధంగా మన ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. రైతుల కూడా త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ అవుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

# కులాదరిత జనగణనతోనే సామాజిక న్యాయం

- జిల్లా అదనపు కలెక్టర్ యం సుదీర్ కు వినతి పత్రం
- బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్
- బియంయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్

**పరిగి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి మెమోరాండం పంపించడం జరిగింది. 1931 నుండి ప్రస్తుతం 2024 వరకు దేశంలో సగభాగం ఉన్న బీసీలకు కులగణన చేయకపోవడానికి వ్యతిరేకంగా దేశంలో కుల గణన చేయాలని జనాభా ప్రతిపదికన వారి 52 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని దేశమంతటా భారత్ ముక్తి మోర్చా ఆర్పివిఎం ఓబీసీ మోర్చా బియంయం ఆధ్వర్యంలో డిసెంబర్ 31న దేశం అంతట భారత్ బంద్ లో భాగంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కి మేమరండం ఇచ్చారు. ఈ సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఈవీఎంల ద్వారా పీపుల్ రిప్రెజంటేటివ్ యాక్ట్ 1951 కు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుందని, ప్రజాస్వామ్యాన్ని ఓటు హక్కును హత్య చేస్తుందని, కేంద్ర ఎన్నికల కమిషన్ 08అక్టోబర్ 2013న సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఈవీఎం మిషన్లో ద్వారా పారదర్శకమైన ఖచ్చితమైన ఎన్నికలు జరగవు అని సుప్రీంకోర్టు చెప్పిన కూడా సుప్రీంకోర్టు తీర్పును పాటించకుండా దేశ పౌరుల ఓటు హక్కును జీరో చేస్తుందని అన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషన్ ఈవీఎంలకు వ్యతిరేకంగా బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించి ఓటు హక్కును కాపాడాలని కోరారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచ్చితంగా వాక్యాలు చెయ్యడానికి వ్యతిరేకంగా దేశం లో అశాంతి కలిగి ఉన్నదని రాష్ట్రపతి కేంద్ర హెూం మంత్రి పై రాజ్యాంగబద్ధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యమ ను ఓటు హక్కును కాపాడవలసిందిగా విన్నపించారు.

ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, బీఎంపీ పార్టీ మండల నాయకులు ఎం రవీందర్ నాయక్, బాబ్య సూర్య నాయక్, బివిఏం జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్, కొర్ర బాలకృష్ణ నాయక్ జిల్లా నాయకులు



నాయక్, భరత్ ముక్తి మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ ఎస్ఐలకు ఘనంగా సన్మానించిన ఎస్ఐ పి శంకర్

**బషీరాబాద్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

ముగ్గురు శిక్షణ ఎస్ఐలు బషీరాబాద్ పీఎస్ నుంచి ఒక నెల శిక్షణ విజయ వంతంగా ముగించుకుని బషీరాబాద్ పీఎస్ నుంచి తదుపరి బేటాలియన్ శిక్షణ నిమిత్తం వెళ్తున్న ట్రైనీ ఎస్ఐలకు ఎస్ఐ పి శంకర్ ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంలో ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ బషీరాబాద్ పిఎస్ స్టేషన్లో ఒక నెల ట్రైనింగ్






ఎస్సైలు ముగ్గురు విధుల పరకంగా సక్రమంగా నిర్వహించడం జరిగింది, శిక్షణ నిమిత్తం వెళ్తున్న ఎస్ఐలు అక్కడ కూడా మంచిగా విధులు నిర్వహించి ఇంకా ఉన్నత పదవులకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నారాయణ , లోక్య నాయక్, నర్సింలు, రాఘవులు, స్వప్న పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహెూత్సవం లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్, సొసైటీ వైస్ చైర్మన్

**బషీరాబాద్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి**

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ధర్మశాస్త్రఅయ్యప్ప స్వామి, అయ్యప్ప నగర్ తాండూర్ దేవాలయంలోమహా పాడిపూజ మహెూత్సవానికి మంగళవారం రోజు బషీరాబాద్





మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్,బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి ,మాజీ సర్పంచులు దేవి సింగ్, విష్ణువర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మోహన్, పవన్ ఠాకూర్ స్వామి, అనిల్, విష్ణు స్వామి, గోపాల్, సిద్ధార్థ, మాణిక్ రావు, శ్రీహరి, మోహన్, అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, వివిధ గ్రామాలనుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహెూత్సవం

**-అయ్యప్ప స్వామి దీవెనలు అందరిపై ఉండాలి**

**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అయ్యప్ప స్వామి మహా పడిపూజ**

**తాండూర్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:-**

తాండూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి





మహాపడి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దంపతులతో పాటు కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భారీగా తరలివచ్చిన అయ్యప్ప స్వాముల నృత్యాలు, భక్తుల ఆటపాటలు అందరినీ అలరించాయి. స్వామి వారి సంకీర్తనలు, భజనల మధ్య అయ్యప్ప స్వామి పల్లకీ సేవ అంగరంగ వైభవంగా కొనసాగింది.అయ్యప్ప స్వామి నామస్మరణలతో తాండూరు పట్టణం మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గ ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. రానున్న కొత్త సంవత్సరంలో తాండూర్ నియోజకవర్గ అభివృద్ధితోపాటు నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా సుఖశాంతులతో వర్ధిల్లాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, భక్తులు, అభిమానులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పసి బాలుడి మిస్సింగ్ కేస్ సుఖాంతం

-24 గంటలు గడవకముందే తల్లి చెంతకు చేర్చిన కరన్ కోట్ పోలీసులు

-పసి బాలుడిని రూ 60 వేలకు విక్రయించిన నేరస్తుడు

-ఐదు ప్రత్యేక బృందాలతో బాలుడి ఆచూకీని ట్రేస్ చేసిన కరన్ కోట్ పోలీసులు

-ఐదుగురు పోలీసులకు రివార్డులు అందజేసిన సీఐ

-బాలుడి కిడ్నాప్ కేసులో నలుగురు అరెస్ట్ మరో ఇద్దరు పరార్

-వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ నగేష్ :ఎస్సై విఠల్ రెడ్డి

**తాండూరు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:**

కిడ్నాప్ గురైన పసి బాలుడిని కరన్ కోట్ పోలీసులు చేదించారు. మంగళవారం రోజు తాండూర్ మండలం గౌతాపూర్ లోని రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రూరల్ సిఐ నగేష్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన హుస్సేన్ భాష, నిందితులను అదుపులోకి తీసుకున్నామని సీఐ వెల్లడించారు. ఇందులో ప్రధాన నిందితుడు చెన్నప్ప అనే వ్యక్తి డబ్బు ఆశతో హుస్సేన్ భాష కుటుంబంలోని ఎడాది బాలుడిని తీసుకెళ్లి ముందుగా అనుకున్నట్లుగా తాండూరు పట్టణం ఇంద్రనగర్ కు చెందిన బుడిగ జంగం కృష్ణకు రూ 60 వేల రూపాయలకు విక్రయించినట్లు గుర్తించామని చెప్పారు.








భార్య పిల్లలతో వివిధ ప్రాంతాలలో జీవనోపాధి పొందుతూ తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద తల దాచుకున్నారని చెప్పారు . ఈనెల 29న రాత్రి 9 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులతో పాటు సంవత్సరం పసి బాలుడిని పక్కలో పడుకోబెట్టుకుని నిద్రించారని సీఐ వివరించారు. మరుసటి రోజు ఉదయం చూసే సరికి ఏడాది పసిబాలుడు కనిపించకపోవడంతో కరన్ కోట్ పోలీసులను ఆశ్రయించారని రూరల్ సీఐ నగేష్ మీడియా ముందు వెల్లడించారు. మిస్సింగ్ కు గురైన పసి బాలుడి ఆచూకీ కోసం సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ విఠల్ రెడ్డి వివిధ కోణాలలో ఆరాతీసిన తదుపరి ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి గౌతాపూర్ చౌరస్తా వద్ద సేకరించిన సిసి ఫుటేజీ ఆధారంగా అనుమానితులను గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోనే మిస్సింగ్ కు గురైన బాలుడి ఆచూకీని 24 గంటల లోపే గుర్తించగలిగామన్నారు. బాలుడిని మరో చోటికి తరలించే క్రమంలో మర్పల్లి మండలం షాపూర్ వద్ద పసిబాలుడుని తీసుకున్న బుడిగె జంగం కృష్ణ కుటుంబం తాండూర్ పట్టణంలోనే ఉండగా పోలీసుల తనిఖీలు సోషల్ మీడియాలో వచ్చిన సమాచారాన్ని గుర్తించిన నిందితులు పసి బాలుడిని తన బంధువుల ఇంటికి తరలించేందుకు ప్రయత్నించారని చెప్పారు. పసి బాలుడి కిడ్నాప్ కేసులో ఆరుగురు వ్యక్తుల పాత్ర ఉందని అందులో శంకర్, పద్మమ్మ,హనుమంతు, లక్ష్మి, సాయమ్మ,పద్మ లు కాగా హనుమంతు, లక్ష్మి ఇద్దరు కూడ పరార్ లో ఉన్నట్లు చెప్పారు. పరార్ లో ఉన్న ఇద్దరిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని వెల్లడించారు. బాలుడిని ట్రేస్ చేసేందుకు చాకచక్యంగా వ్యవహరించిన కరన్ కోట్ పోలీసులు ప్రతాప్ సింగ్, రవి, మహేష్, దస్తప్ప, నర్సిములు లను సీఐ నగేష్, ఎస్ఐ విఠల్ రెడ్డి అభినందించి రివార్డు బహుమతిని అందజేశారు. అదుపులోకి తీసుకున్న నేరస్థులపై 292 /2024,యుఎస్, 137(2) బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసిన పోలీసులు నేరస్థులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు చెప్పారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడుగా అందోజు శ్రీనివాసచారి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 31( ప్రజాజ్యోతి)**

ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులుగా అందోజు శ్రీనివాసాచారి నియమితులయ్యారు.గత ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కమిటీ పదవీకాలం ముగిసిపోవడంతో గత కమిటీలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం, నియోజకవర్గంలోని అన్ని డివిజన్ సంఘాల కమిటీ సభ్యులతో ఉన్న సత్సంబంధాలను దృష్టిలో ఉంచుకొని రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కమిటీ ఆయనను ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పులిగిల్ల



శ్రీనివాస చారి కమిటీ సమక్షంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అందోజు శ్రీనివాసచారి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని,తనకు పదవులు శాశ్వతం కాదని విశ్వబ్రాహ్మణుల సమస్యలే ప్రధాన ఎజెండగా ముందుకెళ్తానన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వబ్రాహ్మణ సోదరులందరికీ నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాటసింగారం ఫ్రూట్ మార్కెట్ లో ఏఐటీయూసీ నూతన కమిటీ

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)**

అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని బాటసింగారం ఫ్రూట్ మార్కెట్లో నూతనంగా ఏఐటియుసి యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ అధ్యక్షతన



నిర్వహించిన కార్యక్రమానికి ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.కూలి హమాలి భవన నిర్మాణ పనులు చేసే ప్రతి ఒక్క కార్మికునికి తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడంతోపాటు వారి వారి పిల్లలకు ఉచిత విద్యను అందించాలని, కుటుంబ సభ్యులందరికీ నాణ్యమైన ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని, లేబర్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, శ్రమకు తగ్గ ఫలితం దక్కేలా ప్రభుత్వం కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా హాజీ బాయి, అధ్యక్షులుగా మక్సుద్ బాయ్, ఉపాధ్యక్షులుగా షరీఫ్ బాయ్, రాములన్న, మున్నాభాయ్, అలీమ్ భాయ్, ప్రధాన కార్యదర్శిగా చిన్న గౌడ్, కోశాధికారిగా పోచయ్య, శంకర్ నాయక్, సహాయ కార్యదర్శిగా గంగారం, దేవేందర్, లైక్ బాయ్, కార్యవర్గ సభ్యులుగా తిప్పన్నా, ఉప్పర్, ఎండి అబ్దుల్లా, ఎండి అతి, ఎండి అప్సర్, జి కృష్ణ, ఏం సాయిలు, ఉత్తప్ప, ఎండి మున్నా, ఎండి సోయల్, శ్రీకాంత్, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# చేవెళ్లలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎస్ఎఫ్ఐ జెండా ఎగురవేసిన జిల్లా కార్యదర్శి శంకర్

**చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవ



వేడుకలను చేవెళ్ల ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ సందర్భంగా చేవెళ్లలో ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడ శంకర్ హాజరై మాట్లాడుతూ... 1970లో కేరళలోని త్రివేంద్రం లో ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం ,సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిందని అధ్యయనం, పోరాటం నినాదంతో ముందుకెళ్తుందని అన్నారు. చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు అనే నినాదంతో ఏఐఎస్ఎఫ్ విద్యా రంగ, విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. గత 55 సంవత్సరాల నుంచి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాల నిర్వహిస్తూ దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని అన్నారు. ఎన్నికలు జరిగినా




ఎస్ఎఫ్ఐ గెలవడం అందుకు నిదర్శనమని అన్నారు విద్యార్థుల సమస్యలపై స్కాలర్షిప్స్ ఫీజు నెంబర్స్మెంట్స్ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉన్నటువంటి సమస్యలపై ఎస్ఎఫ్ఐ అనేక పోరాట నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్, చేవెళ్ల మండల అధ్యక్షులు సమీర్, కార్యదర్శి చందు, మొయినాబాద్ మండలం అధ్యక్షుడు చరణ్ గౌడ్, కార్యదర్శి తేజ, ఎస్ఎఫ్ఐ నాయకులు పి. నవీన్, పి. శివ, సందీప్, సాయి చరణ్, సిద్ధు, ప్రవీణ్, సంతోష్, సౌమ్య, శ్రావణి, మమత, అమూల్య, గాయత్రి, సంధ్య, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం గొల్ల గూడ గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ నాగుల శంకర్ గురు ప్రసాద్ ఎల్ఐసి నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం చేవెళ్ల పా త్రి కే య ు ల ు



ఆవిష్కరించారు. చేవెళ్ల ప్రాంత ప్రజలందరికీ శంకర్ గురు ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా ఆరోగ్య భీమా కలిగి ఉండాలని తెలిపారు. ఆరోగ్య బీమా లేకపోవడం వల్ల కార్పొరేట్ ఆసుపత్రులలో లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయని ఆరోగ్య భీమా ఉండడం వల్ల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య భీమా జీవిత బీమా చేసుకోవాలని సూచించారు. చేవెళ్ల పాత్రికేయుల ఆధ్వర్యంలో ఎల్ఐసి క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో



గోపాల్, రాజేష్, రాజశేఖర్ రెడ్డి, రాకేష్, మధు, సుభాష్ రెడ్డి, ప్రవీణ్, రమేష్, సలీం, శ్రీను, సత్యం, యాదయ్య, రమేష్, నరేందర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, బిజెపి మండల కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, తాజుద్దీన్ రాఘవేందర్ రెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**చేవెళ్ల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి ప్రజలందరికీ 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సర అనుభవాలను విజయాలను వైఫల్యాలను గుర్తుచేసుకొని ఈ కొత్త సంవత్సరంలో విజయాల కోసం తప్పించాలని వారు ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని ప్రతి కుటుంబంలో ఆనందం వెలుగులు నింపాలని వారు కోరారు. ముఖ్యంగా



విద్యార్థులు యువత రైతులు మహిళలు ప్రభుత్వ ఉద్యోగులు పట్టుదల క్రమశిక్షణతో ముందుకు సాగి విజయాలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నియోజకవర్గ అభివృద్ధికి 'కల్వకుంట్ల' సేవలు అభినందనీయం

## కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా

**మెట్ పల్లి, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి :** కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అందిస్తున్న సేవలు అభినందనీయమని, సేవలు ఇదేవిధంగా కొనసాగాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. మంగళవారం టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు జన్మదినం సందర్భంగా ఆయనను కలిసిన కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు చిత్రంతో ప్రత్యేకంగా రూపొందించిన పొటో ఫ్రేంను ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తన వంతు



సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ చెక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డులు, పట్టణాలు ఇలా అన్ని ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని అన్నారు. నియోజవర్గంలో అపరిష్కృత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు.

భవిష్యత్తులో కూడా కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అన్ని రకాల సహకారం అందిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి ఆయనకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి తాము సైతం భాగస్వాములు అవుతుండడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ. సోషల్ మీడియా జిల్లా కోన రాకేష్ నాయకులు వెంకటగిరి. మొగిలి రాజేందర్ శీను అన్వర్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సుజిత్ రావు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**మెట్ పల్లి, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి :** టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదిన సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ




సివిల్ హాస్పిటల్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వించారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అమ్ముల పవన్, ఎన్.ఎస్.యు.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్ , ముద్దాం ప్రశాంత్, కోరే రాజు, మజ్జీద్, సమీర్, శ్రీలాక్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల కి బయలు దేరిన అయ్యప్ప భక్తులు

**జగిత్యాల , డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:** జగిత్యాల పట్టణంలోని కొందరు అయ్యప్ప భక్తులు నియమ నిష్ఠలతో మండల దీక్ష పూర్తి చేసుకొని స్థానిక అయ్యప్ప ఆలయంలో గురుస్వాములచే ఇరుముడి కట్టుకొని కేరళ రాష్ట్రం



లో కల శబరి కొండల్లో వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి దర్శనంకు వెళ్లిన అయ్యప్ప భక్త బృందాలు వీరు అయ్యప్పస్వామి దర్శనము తరువాత స్వామివారి కి ఇరుముడి సమర్పించి దర్శనం తరువాత వచ్చి దీక్ష విరమణ చేస్తాము అని మా ప్రతినిదికి తెలియచేశారు.

## జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన ఐపిఎస్ విద్యార్థులు

**సుల్తానాబాద్,డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి):** స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ పాల్ పోటీలలో ముగ్గురు రజక పథకం సాధించి వారి సత్తా చాటారు.డిసెంబర్ 24,25,26 తేదీలలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో జరిగిన 9వ సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్స్, యూత్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో స్థానిక ఇండియన్




పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎస్ నిఖిల్, శ్రీయాన్ వర్షిత్, సిహెచ్ వర్షిత్ రజత పతకం సాధించి వారి సత్తా చాటారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో పథకాలు సాధించడం చాలా అభినందనీయమని అన్నారు. క్రీడలలో రాణించడం వలన చదువు పై దృష్టి,క్రమశిక్షణ వెలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ ,సతీష్ తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ టోర్నమెంట్ కు ఎంపిక

**చొప్పదండి, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి):** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ లో జరిగే జాతీయస్థాయి హాకీ ఛాంపియన్షిప్ పోటీలకు రుక్మాపూర్ సైనిక్ విద్యార్థి పి. దుర్గరాజు



ఎంపికయ్యాడు. జనవరి 2 నుండి 7వ తేదీ వరకు ఎస్ జి ఎఫ్ అండర్-14 సంవత్సరాల హాకీ నేషనల్ టోర్నమెంట్ జరుగుతుంది. ఎంపికైన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసి రావు, ప్రిన్సిపాల్ జి కాళహస్తి, ఎస్ వి పి శ్రీనివాస్, జెవిపి ప్రమోద్ రాజు, పిడి ఇనాక్ బాలసుందర్రావు, పి ఈ టి విక్రమ్ తదితరులు అభినందించారు.

## రైతు వేదికలో రైతునేస్తం

**చొప్పదండి ,డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. పుట్టగొడుగుల సాగు విధానం, లాభాల పైన రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను శాలువతో సత్కరించి మల్లన్నపేట జాతర కమిటీ సభ్యులు

**జగిత్యాల క్రైమ్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా జాతర జరుగుటకు సహకరించినందుకు మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో మర్యాద పూర్వకముగా కలిసి శాలువతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డిసెంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరిగిన జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే దర్శనం చేసుకోవడం జరిగిందని, ఈ యొక్క జాతర ప్రశాంత వాతావరణంలో జరుగుటకు సహకరించిన ప్రజలకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.జాతరకు సంబంధించి ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి , ఎస్.ఐ సతీష్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ఇతర పోలీస్ అధికారులు,ఎస్.ఐ లు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే జాతరను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ ప్రశాంత



వాతావరణంలో పండగల ను నిర్వహించడానికి పోలీస్ శాఖ తరపున కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు. యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ లు సతీష్, ఉమ సాగర్, శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, ఆలయ ఈవో విక్రమ్, ట్రస్ట్ సభ్యులు శాంతయ్య, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లి లో గుట్టలు పట్టాలు చేసిన గత తహసీల్దార్..

### పై అధికారులు సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలి

### రైతు నాయకుడు తీర్థలా కొమురెల్లి డిమాండ్

**ముత్తారం డిసెంబర్ ,31 (ప్రజాజ్యోతి)**



మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ శివారులోని ఎర్రమట్టి గుట్టలను పరుపు బండలను గత%శీ%లో ముత్తారం తాసిల్దార్ గా పని చేసిన ఒక అధికారి నీ డబ్బులు దండుకొని గుట్టలకు పట్టాలిచ్చిందని ఆయన పేర్కొన్నారు, నా భూమి పట్టా చేయుటకు లంచంగా 50.000/- రూపాయలు తీస్కొని నాకు పట్టా చేయకుండా నా భూమిని అక్రమంగా కర్రే శాంతమ్మ వద్ద 1 లక్ష రూపాయలు లంచంగా తీస్కొని నా భూమి పట్టా చేసిన ముత్తారం మండల మాజీ తహసీల్దార్ ను సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు చేపడుతూ వీలైతే శాశ్వతంగా విధుల నుండి తొలిగించాలని తీర్థలా కొమురెల్లి పేర్కొన్నారు..

## ముదిరాజు కులస్తులు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందజేత

**ముత్తారం డిసెంబర్ ,31 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తులకు సంబంధించిన ఇంటి స్థలాల పట్టాల కోసం మంగళవారం రోజు మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాద్ క్యాంప్ ఆఫీస్ లో కలిసి ఇళ్లకు సంబంధించిన పట్టాల



విషయం గురించి తెలుపగా మంత్రి శ్రీధర్ బాబు స్పందించి పెద్దపల్లి కలెక్టరు తో మాట్లాడి వారందరికీ కూడా పట్టాలు మంజూరు చేయవలసిందిగా ఆదేశాలు చేసినట్లు వారు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నాగినేని జగన్మోహనరావు, మాజీ సర్పంచ్ తాటిపాముల వకులరాణి-శంకర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బొల్నేని బుచ్చంరావు,ముదిరాజ్ సోసైటీ సెకరేటరీ కుక్కల చందు, మాజీ ముదిరాజు సంఘ పెద్దమనిషి పెయ్యాల శంకర్, పాల్గొన్నారు.

## జగిత్యాల మానస హై స్కూల్ లో అకట్టుకున్న ఆధ్యాత్మిక “శ్లోక స్తుతి” కార్యక్రమం

**జగిత్యాల రూరల్, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:** జిల్లా కేంద్రంలోని మానస ఉన్నత పాఠశాలలో ఇప్పటివరకు ఎక్కడ





నిర్వహించనటువంటి నూతన కార్యక్రమం “శ్లోకస్తుతి” కార్యక్రమాన్ని విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు., మానస పాఠశాలలో డిసెంబర్ 31 తేదీన జరుపుకునే విదేశీ పాశ్చాత్య సంస్కృతి వేడుకలకు భిన్నంగా మన భారతీయ ఆచారాలను సంస్కృతి సంప్రదాయాలను వెలుగులోకి తీసుకొచ్చేల పిల్లలందరినీ ఆధ్యాత్మిక బాటలో నడపడానికి పాఠశాల యాజమాన్యం వినూత్నంగా “శ్లోక స్తుతి” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలికారు., ఈ కార్యక్రమంలో 3 నుండి 5వ తరగతి విద్యార్థులందరూ గణపతి, లక్ష్మీ, వెంకటేశ్వర స్వామి, శివుడు పార్వతి ,దుర్గామాత, గాయత్రి ,అయ్యప్ప హనుమాన్, రాముడు, తులసి, దీపజ్యోతి, సరస్వతి, విష్ణుమూర్తి ,సత్యనారాయణ స్వామి, దక్షిణామూర్తి మొదలగు దేవత శ్లోకాలను నిర్విరామంగా పఠించడం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నదని పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు హరిచరన్ రావు మౌనిక రావులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అత్యవసర చికిత్సకు ఎల్.ఓ.సి మంజూరు...

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు...

**కోనరావుపేట డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన వంగపల్లి శ్రీనివాస్వ్యవసాయ కూలి పనులు చేస్తూ ఉండగా ఒడ్డు మీది నుండి జారి పడగా మెడ కింది బాగానా నాలుగు ఎముకలు విరిగాయి.అతనికి జరిగిన ప్రమాదాన్ని స్థానిక శాసనసభ్యులు %ఓ%ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లగా శ్రీనివాస్ కు అవసరం అత్యవసర చికిత్స నిమిత్తం 2,50,000 రెండు లక్షల ఇరువై ఐదు వేలు మంజూరు చేసినారు. ఇట్టి ఎల్ఓసి ని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా మాట్లాడుతూ గడచిన పన్నెండు నెలలలో వేములవాడ నియోజకవర్గంలో దాదాపు రెండు కోట్ల పై చిలుకు ఎల్ ఓ సి లు మంజూరు చేపించిన ఘనత కేవలం ఆది శ్రీనివాస్ కే దక్కిందని, ఇంత పెద్ద మొత్తంలో ఎల్ఓసి లను మంజూరు చేయించి ప్రజా ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నందుకు మండల శాఖ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలో ఒక్క ఎల్ ఓ సి ఇప్పించలేనీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని ఏద్దేవా చేశారు.బిఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు వారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ



చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కర్రోళ్ల భాస్కర్,బొమ్మేన భాస్కర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ నాయిని ప్రభాకర్ రెడ్డి,అప్పల నాగభూషణం, వెంగళ వెంకటేశం, బొర్రా రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల స్వామి, యూత్ నాయకులు రవీందర్, కొమ్ము చంద్రయ్య, కొమ్ము మల్లయ్య , ముధం వెంకటేశం, సుర ప్రశాంత్ , ధర్ర రవి,కొమ్ము నర్సయ్య, మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి.** రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని వారి నివాసం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. జగిత్యాల నియోజక వర్గం లో రహదారులు, బ్రిడ్జి ల నిర్మాణం కోసం 44 కోట్లకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిం ది.



గోవింద్ పల్లి బ్రిడ్జి,నరసింగాపూర్ బ్రిడ్జి,హనుమాజీ పెట్ ,లచ్చక్క పెట్,సంఘం పల్లి బ్రిడ్జి లు మరియు ఇతర రహదారులు నిర్మాణం కోసం 44 కోట్ల నిధుల మంజూరుకు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి వచ్చే బడ్జెట్ లో ప్రతిపాధనలు ప్రవేశపెట్టి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు.

# కరీంనగర్ సౌత్ జోన్ బిజెపి పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 31, ప్రజాజ్యోతి,** భారతీయ జనతా పార్టీ సంఘటన పర్వ్,2024లో భాగంగా కరీంనగర్ సౌత్ జోన్ పరిధిలోని 11, 12 , 32 డివిజన్లకు చెందిన పోలింగ్ బూత్ లకు ఎన్నికల సమావేశాన్ని నిర్వహించి, నూతన కమిటీలకు అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. 32 డివిజన్ లోని 285 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా సౌడోజ్ అభిలాష్,286 కి మాషం వెంకటేశం,287 కి జెట్టి సంతోష్,322 కిఅల్లి ప్రశాంత్ , 323 కి నాంపల్లి వెంకటేష్, 324 శ్రీనివాస్, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11వ,12వ డివిజన్ లోని ఆరు బూత్ కమిటీలకు ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకున్నారు. 291 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా కోమటిపల్లి అరుణ్,292కి గంకిడి శ్రీకాంత్ రెడ్డి,293 కి బొద్ద శ్రవణ్ కుమార్,294 కి పిట్టల సుమంత్,295. కి నాంపల్లి రమేష్,296 కి వంగ సంపత్ పటేల్లు ఏకగ్రీవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సౌత్ జోన్ కన్వీనర్ నాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల సమావేశం లోఎన్నికల అధికారి సింగిరెడ్డి కృష్ణారెడ్డి , కళ్లెం వాసుదేవ రెడ్డి, టౌన్ టూ కోఆర్డినేటర్ గుంజేటి శివకుమార్ కన్వీనర్ అడిచెర్ల రాజు , రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి బండారి గాయత్రి , రామకృష్ణారెడ్డి, నాగేవల్లి భాస్కర్, బైరి శ్రీనివాస్ , కాల్వ పూర్ణచందర్ రెడ్డి , గున్నాల కన్నాంబ , నల్లాల ఓదెలు, చిలక నరసప్ప, పురం హరి, తిప్పారపు శ్రీనివాస్ , విజయ్, దేవసాని వేణు, దాడి శంకర్, ఓంకారం రఘు, బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన యాళ్ల.పుల్లయ్యకు ఘన సన్మానం

**కొత్తగూడెం సింగరేణి/డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి) :**
సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తూ 37 సంవత్సరాలు సుదీర్ఘంగా సింగరేణి సంస్థలో పని చేసి ది.31/12/2024 మంగళవారం రోజున పదవి విరమణ పొందుతున్న యాళ్ల.పుల్లయ్య,కు, భార్య, ఇద్దరు పిల్లలకు ఏరియా వర్క్ షాప్ లో వర్క్ షాప్ హెచ్.ఓ.డి, టి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్



డిపార్ట్మెంట్లో 33 కెవి లైన్ టవర్స్ ఎక్కి పనిచేయడంలో దిట్ట, ట్రాన్స్ఫార్మర్స్, పి.టిలు,సీ,టీలు, పాత వాటి ప్లేస్ లో కొత్తవి ఏర్పాటు చేయడంలో వారి నైపుణ్యం, కనుపరుస్తూ శ్రద్ధవహించి, ప్రొడక్షన్ ప్రోడక్టివిటీ లో సహాయా సహకారలు అంది ఇవ్వడంలో వారు సిద్ధహస్తులు, రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యలతో, కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్,వర్క్ షాప్ ఇంజనీర్స్ టి.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ, సూపర్వైజర్స్, వై రవి, బి.వెంకట్రాం, యు.రమేష్ బాబు, నాగ మోహన్, భానుచందర్, కృష్ణ,యాకుబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ జాన్ కెనడి, ఎం అశోక్, సంఘవిర. ఐమంత్స్, కాసర్ల మోహన్రమేష్, బెల్లంకొండ, నరసింహారావు, తహెర్ అలీ బేగ్, పవన్ కుమార్, కృష్ణ, శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, జివిఎల్, డి సమ్మయ్య, పులి కుమార్ స్వామి, వెంకటస్వామి, రాజ్ కుమార్, ఎస్ మహేశ్వర రావు, గోగ్గిళ్ళ శ్రీనివాస్, సుందర్ రాజ్, పద్మావతి, వాసంతిక, ఉమా స్పందన, అఖిల్, శ్రీనివాస్, ఉమా, శ్రీకాంత్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏరియా డిస్పెన్సరీ సమస్యలు తీర్చాలి : హెచ్ఎంఎస్

**కొత్తగూడెం సింగరేణి/ డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి) :**
కొత్తగూడెం ఏరియా డిస్పెన్సరీలో నైట్ షిఫ్ట్ లలో కూడా వార్డ్ అసిస్టెంట్లను



నియమించాలని, ఏరియాలో ఉన్న కార్మికుల కుటుంబాల సంక్షేమం గురించి చొరవ చూపాలని కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల గురించి వివరిస్తూ కొత్తగా వచ్చిన సమస్యలు తీర్చాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు కోరారు. సానుకూలంగా స్పందించి కృతజ్ఞ సమస్యలు తీరుస్తామని వాటి అమలు ప్రత్యేక మార్గదర్శకాలు సూచిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్, సి ఎస్ పి సెక్రటరీ పూర్ణచందర్, శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ సారయ్య, సెక్రెటరీ అనిల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ భక్తులకు న్యూ ఇయర్ గుడ్ న్యూస్ చెప్పిన చంద్రబాబు

**ఇల్లందు/ డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ భక్తులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు న్యూ ఇయర్ గుడ్ న్యూస్ చెప్పినట్లు తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు ముద్రగడ వంశీ తెలిపారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ త్వరలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారుసు లేఖలకు టిటిడి అనుమతి కోసం ఏపీ సియం చంద్రబాబును టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు కలిసి ఈ అంశంపై



చర్చించి అనుమతి తీసుకున్నారన్నారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు విఐపి బ్రేక్ దర్శనానికి వారానికి రెండు సిఫార్సు లేఖలకు ఏపీ సీఎంచంద్రబాబు నాయుడు అంగీకరించినట్లు పేర్కొన్నారు. వారానికి 2 సిఫారుసు లేఖల చొప్పున రూ. 300 దర్శనానికి అనుమతి లభించిందని, ఈ మేరకు తెలంగాణా సిఎం రేవంత్ రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ ద్వారా తెలిపారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలపై చంద్రబాబు నాయుడుకు అమితమైన ప్రేమ ఉందని, అందుకు ఇదే నిదర్శనమని, భక్తుల ఇబ్బందులను గమనించి ఈ నిర్ణయం తీసుకున్న చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారి ప్రాణం తీసిన నీటి తొట్టి

### కన్నీరు మున్నీరు అవుతున్న తల్లిదండ్రులు

**జూలూరుపాడు/ డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి) :**
మండల పరిధిలోని మాచిన పేట తండాలో మంగళవారం విషాదం చోటుచేసుకుంది. లాకావత్ అశోక్ శివాని దంపతుల రెండు సంవత్సరాల కుమారుడు మంజునాథ ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి తోట్టిలో పడటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. కోతుల బెడద కారణంగా తల్లి ఇంట్లో తలుపులు వేసి వచ్చుసరికి బయట ఆడుకుంటున్న కుమారుడు ప్రమాదవశాత్తు నీటీతొట్టలో పడి నీటిలో తేలి ఆడుతుండగా తల్లి భయంతో చుట్టుపక్కల ఉన్న బంధువులను పిలిపించి బయటికి తీయించగా అప్పటికే వికటజీవిగా కనిపించాడు తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.



# వైభవంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు

**మత్స్యావతారంలో దర్శనమిచ్చిన రామయ్య**

**జనవరి 8 వరకు ప్రత్యేక పూజలు**

**దశావతారాలలో దర్శనమివ్వనున్న స్వామి వారు**

**ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు**

భద్రాచలం/ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :
సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి కొలువైయున్న భద్రాచలం పుణ్యక్షేత్రంలో సీతారాముల కళ్యాణం శ్రీ రామనవమి, వైకుంఠ ఏకాదశి వేడుకలు ప్రధాన ఉత్సవాలుగా చెప్పవచ్చు.

**దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రగిరి ముక్కోటి ఉత్సవాలకు సిద్ధమైంది. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు వైభవంగా ప్రారంభం కాగా తొలిరోజు రామయ్య మత్స్యవతారంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. భద్రాద్రిలో వైకుంఠ రాముడికి జరిగే ప్రధాన ఉత్సవాలలో ఇది ఒకటి. ఈ నేపథ్యంలోనే ఈ ఉత్సవాలపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం..**

ఈ నేపథ్యంలోనే సదరు ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం వైభవంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు జనవరి 8 వరకు కొనసాగనున్నాయి.



### దశావతారాలలో స్వామివారి దర్శనం

**మొదటి రోజు (డిసెంబర్ 31) మత్స్యావతారం :**
శ్రీ మహావిష్ణువు ధరించిన అవతారాలలో మొదటి మత్స్యావతారం. దీనికి రెండు పురాణగాధలు ఉన్నాయి. జ్ఞాన నిధులైన బ్రహ్మ నుంచి అపహరించి సముద్రంలో దాగి ఉన్న సోమకాసురిని సంహరించడానికి మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్ధరించారు. రెండోది నావలో ఉన్న వైవస్వత మనువును, సప్తురు ములను సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధాలను జలప్రళయం నుంచి మత్స్యావతారంలో ఉన్న స్వామివారు రక్షిస్తారు. ఈ అవతారాన్ని పూజిస్తే కేతు గ్రహ దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

**రెండోరోజు (జనవరి 1న) కూర్మావతారం :**
అమృతం కోసం క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మంధరగిరి మునిగిపోగా.. దేవతలు, రాక్షసుల ప్రార్థన మేరకు శ్రీమన్నారాయణుడు కూర్మావతారాన్ని ధరించి మునిగిపోయిన మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకొని పైకెత్తి సహాయపడ్డారు. ఈ అవతారాన్ని పూజిస్తే శని గ్రహ దోషాలు తొలగిపోతాయని పండితులు అంటున్నారు.

**మూడవ రోజు (జనవరి 2న) వరాహావతారం :**
ప్రజాసృష్టి చేద్దామనుకున్న స్వయంభువు, బ్రహ్మదుల మొరవిన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని బయటికి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన లోక కంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడడిని సంహరించి భూమిని స్వామి వారు రక్షించారు. ఈ అవతారాన్ని పూజిస్తే రాహు గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

**నాల్గవ రోజు (జనవరి 3న) నరసింహావతారం**
తన ప్రియ భక్తుడైన ప్రహ్లాదుడిని అనేక బాధలకు గురి చేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుడిని సంహరించడానికి స్వామి వారు నరసింహవతారాన్ని ధరించారు. ఈ అవతార నిడివి స్వల్పకాలమైనా భగవంతుడి సర్వ వ్యాపకతను తెలియజేస్తుంది. భూత గ్రహ బాధలు, కుజ గ్రహ బాధలు ఉన్నవారు ఈ అవతారాన్ని పూజిస్తే విముక్తి పొందుతారని శాస్త్రం చెబుతోంది.

**ఐదవరోజు (జనవరి 4న) వామనావతారం**
దేవతల సర్వసంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామనరూపంలో వెళ్లి మూడు అడుగులు దానంగా స్వీకరిస్తాడు. ఒక అడుగుతో భూమిని, రెండో అడుగుతో ఆకాశాన్ని, మూడో ఆడుగుని బలి తలపై మోపి త్రివిక్రముడవుతాడు. ఈ అవతారాన్ని దర్శించటం వలన గురు గ్రహ బాధలు తొలుగుతాయని వేదపండితులు చెబుతున్నారు.

**ఆరవ రోజు (జనవరి 5న)పరశురామావతారం**
శ్రీ మహావిష్ణువు జమదగ్ని అనే మహర్షికి కొడుకుగా జన్మించి పరశురాముడి (భార్గవరాముడు)గా దుష్టులైన కార్తవీర్యార్జునుని, దుర్మార్గులైన రాజులను ఇరవై ఒక్క సార్లు దండెత్తి సంహరించి ధర్మాన్ని స్థాపించాడు. శుక్ర గ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శిస్తే తొలుగుతాయని వేదపండితులు చెబుతున్నారు.




**ఏడవ రోజు (జనవరి 6న) శ్రీరామవతారం**
దశరథుడి కుమారుడిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం. వ్యక్తిగత సౌఖ్యాల కన్నా ధర్మాచరణే ఉత్తమమని, ఆదే శాశ్వతమని భావించి, పరిపూర్ణ మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు శ్రీరాముడు. సూర్యగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శిస్తే తొలుగుతాయని వేదపండితులు చెబుతున్నారు.

**ఎనిమిదవ రోజు (జనవరి 7న)శ్రీ బలరామావతారం**
శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి, 'కృషితో నాస్తి దుర్భిక్షం" అన్న నానుడికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణునికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మ స్థాపనలో సహకరించిన అవతారం శ్రీ బలరామావతారం. ఈ అవతారాన్ని దర్శించిన వారికి మాం

**తొమ్మిదవరోజు (జనవరి 8న) శ్రీకృష్ణావతారం**
దేవకీ వసుదేవలకు అష్టమ సంతానంగా జన్మించి,



కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి భోదించి మావన ఆదర్శాలను, దర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. ఈ అవతారాన్ని దర్శిస్తే చంద్రగ్రహ తొలుగుతాయని వేదపండితులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా పదవ రోజున కల్కి అవతారాన్ని ఆలయంలో అలంకరిస్తారు అలంకారాన్ని దర్శించుకునేందుకు భక్తులకు అనుమతి ఉండదు.

**ఆన్లైన్లో ముక్కోటి టికెట్లు..**
ఉత్తర ద్వార దర్శనాన్ని వీక్షించేందుకు ప్రత్యేక సెక్టార్లను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సెక్టార్లను



విభజించి, రూ.2 వేలు, రూ. 1000, రూ. 500, రూ. 250 టికెట్లను దేవస్థానం వెబ్ సైట్లో అందుబాటులో ఉంచారు. బుధవారం వరకు వీఐపీ సెక్టార్ లో 700 టికెట్లకు గాను 213, రూ. వెయ్యి సెక్టార్లో 300 టికెట్లకు గాను 123, రూ.500కు సంబంధించి మూడు సెక్టార్ల టికెట్లు 950కు గాను 236, రూ.250 సెక్టార్ టికెట్లు 500కు గాను 141 టికెట్లు అమ్ముడు పోయాయి. వీటితోపాటు దేవస్థానంలో జరిగే ఆర్జిత సేవలు, వసతి గదుల వివరాలను సైతం ఆన్లైన్లో అందుబాటులో ఉంచుతున్నారు.

**భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు**
భద్రాద్రి దేవస్థానంలో జరగబోయే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థాన కార్యనిర్వాహణాధికారిని ఎల్.రామాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజాజ్యోతితో మాట్లాడుతూ.... భద్రాచలంలో ముక్కోటి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేయనున్నట్లుగా ఆమె తెలిపారు. ముక్కోటి పనులకు సంబంధించి టెండర్లు పూర్తి కాగా వాటిలో కొన్ని నడుస్తున్నాయని, మరికొన్ని ప్రారంభం కావాల్సి ఉందని, హంస వాహనం పనులను పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహణకు ఇతర శాఖ అధికారులతో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

## రివ్యూ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి భాయ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**
మంగళవారం ఐ డి ఓ సి లో గల సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి రివ్యూ సమావేశం జరిగింది ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.కళావతిభాయ్ మాట్లాడుతూ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (%మీన్హా%) ల సర్వీసులు ఎంతో అమూల్యమైనవని ప్రతి విలేజ్ లో వారి సర్వీస్ విధిగా ప్రజలకు అందే విధంగా చూడాలని ప్రతి ఒక్క గర్భిణీ, చిన్న పిల్లల్ని ప్రతి ఒక్కరిని కూడా చూడాలని ఓపి ఎంటర్ చేయాలని వారికి సంబంధించిన రికార్డ్స్ కూడా మైంటైన్ చేయాలని అలాగే మెడిసిన్స్ ని వారికి సంబంధించిన రాకులలో మెయింటెన్ చేస్తూ మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ అండ్ ఎక్స్పైరీ డేట్ తప్పనిసరి గుర్తించి స్లిప్పులు అరేంజ్ చేసి ఆ రాకులో సంబంధించి ఉంచాలని అన్ని ఫార్మేట్స్ ని రికార్డ్స్ విధిగా నిర్వహించాలని ప్రతి ఒక్కరు కూడా ఓపి స్లిప్పుల్ని వినియోగిస్తూ పేషెంట్స్ కి అందజేయాలని వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఓపి స్లిప్పులు ద్వారా వారికి ఇవ్వాలని మెడిసిన్ కూడా సక్రమంగా అందించి ఫాలో అప్ చేయాలని, వాటర్, చైర్స్, రాక్స్, బుక్స్, రిజిస్టర్స్, నెట్ కనెక్షన్ వారికి వచ్చిన బడ్జెట్ని అందుబాటులో తీసుకొని వాటి నుంచి ఉపయోగించాలని రసీదులు మెయింటైన్ చేయాలని, డ్రై డే ఫ్రైడే తప్పకుండా పాటించాలని మార్నింగ్ ఓపి డ్యూటీని నిర్వహించి మధ్యాహ్నం ఫీల్డ్ కి తప్పనిసరి వెళ్లాలని ఫేషియల్ అటెండెన్స్ ఇన్ టైం లో రెగ్యులర్ గా ఉండాలని పేర్కొన్నారు. డి ఎం అండ్ హెచ్ హెూ డాక్టర్ సైదులు మాట్లాడుతూ తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని తల్లికి గర్భిణీ ఆయన దగ్గర నుంచి పూర్తిగా సర్వీసెస్ అందించాలని అలాగే బిడ్డలకు పూర్తిగా ఇమినేషన్ అందించాలని తల్లి బిడ్డ పూర్తి బాధ్యత వారిదేనని తల్లికి నార్మల్ డెలివరీస్ అయ్యే విధంగా ప్రోత్సహించాలని నార్మల్ డెలివరీస్ దగ్గర నుంచి తల్లిని బిడ్డని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు మానవత్వంతో నిర్వహించాలని తెలిపారు. %రూ.చీజణ% డాక్టర్ రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఓపి స్లిప్పుల్ని వినియోగిస్తూ పేషెంట్స్ కి అందజేయాలని వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఓపి స్లిప్పులు ద్వారా వారికి ఇవ్వాలని మెడిసిన్ కూడా సక్రమంగా అందించి ఫాలో అప్ చేయాలని, మనము నిర్వహించే ప్రతి పనిని సక్రమంగా చేయనట్లయితే మనకి ఎవరైనా స్టేట్ ఆఫీసర్ గానీ జిల్లా కలెక్టర్స్ గానీ వచ్చినప్పుడు మనము ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ప్రతి ఒక్కరు కూడా చిత్తశుద్ధితో ఆత్మ అభిమానంతో మన ఓపి, ఫీల్డ్ డ్యూటీ కి వెళ్లి సర్వీసెస్ నిర్వహించి రిపోర్ట్స్ మొత్తం పూర్తిగా మెయింటైన్




చేయాలని తెలియజేశారు. బడ్జెట్ కూడా పూర్తిగా వినియోగిస్తూ రసీదులు మెయింటైన్ చేస్తూ, తీర్మానించిన తర్వాత మాత్రమే ప్రతి ఒక్క పైసా కూడా తీయాలని వాటిని బాధ్యతగా వినియోగించాలని డ్యూటీస్ నిర్వహించాలని తెలియజేశారు. 12 టైప్స్ ఆఫ్ సర్వీసెస్ విధిగా నిర్వహించాలని సక్రమంగా ప్రజలలో వ్యాధులు ప్రబలకుండా భయాందోళనలు చెందకుండా ప్రతి ఒక్కరి బాధ్యత మీపై ఉందని, బీపీలు గాని ఏవైనా చెకప్ చేయడం వారి హెల్త్ కి సంబంధించిన ప్రతి మెడిసిన్ కి అందజేయడం మీయొక్క బాధ్యతని నీ బాధ్యతను మర్చిపోకుండా ఎంతో ఔదార్యంతో సేవలు ఉన్నతంగా అందించాలని తెలియజేయడం జరిగింది. పి ఓ సి హెచ్ ఐ డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ మీకు అందించే బడ్జెట్ ప్రతిదీ కూడా విధిగా మీరు ఉపయోగించినట్లయితే మళ్లీ కొత్త బడ్జెట్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు కూడా తీర్మానం చేసిన తర్వాత బడ్జెట్ని ఉపయోగించాలని మీకు సంబంధించిన బుక్స్ గాని, రాక్స్ గాని, ప్రతి ఐటమ్ ని కొనుక్కోవచ్చని ప్రతిదీ కూడా రసీదు తీసుకొని మెయింటైన్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డెమో సాంబశివరెడ్డి, డీపీవో దుర్గ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖవారి హెచ్చరిక

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
గాలిపటం ఎగురవేసేటపుడు జాగ్రత్తలు పాటించండి.ఈమధ్య వరుస సెలవులు వస్తున్నందున ఎక్కువ మంది కాలక్షేపానికి కుటుంబసమేతంగా పిల్లలతో కలసి గాలిపటాలు ఎగురవేస్తూ ఉత్సాహ పడుతూ ఉంటారు. తప్పులేదు రోజూ పనివత్తిడిలో విరామం లేకుండా కష్టపడుతూ వారాంతపు సెలవుల్లో లేదా పండగ సెలవుల్లో కాస్త ఉల్లాసం కొరకు పిల్లలతో కలిసి వాళ్లకు ఇష్టమైన కార్యక్రమాలు చేస్తూ ఉత్సాహ పరుస్తూ అంటారు.
అందులో ఒకటి గాలిపటం ఎగురవేయడం అది కూడా పోటాపోటీతో పథంగీ ఆట ఆడుతుంటారులి అందులో అస్సలు సమయమే తెల్వదు.కాని అక్కడే ఉంది అసలైన సమస్య పథంగి ఎగురవేసే ఆనందంలో పరిసర ప్రాంతాలలో ఉన్న విద్యుత్తీగలు ప్రహరీ గోడలేని బిల్డింగ్ పైకప్పులు,లాంటివి గమనించకుండా మేడపైన గాలిపటం ఎగురవేస్తూ ప్రమాదాల బారిన పడుతూ ఉంటారు.అందులో అభం శుభం తెలియని చిన్నపిల్లలే ఎక్కువ లోకజ్ఞానం తెలియని పిల్లలు తన గాలిపటం ఎగురవేస్తూ కరెంటు



తీగలకు చుట్టుకుంటే దాన్ని లాగుతూ లేదా కర్ర సహాయంతో లేదా ఇనుప పైపులాంటి వాటితో తొలగించే ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడుతున్నారు....
**ఇలాంటి ప్రమాదాలను నివారిద్దాం**
**అందుకు కొన్ని సూచనలు:**
తల్లిదండ్రులు తోడు లేకుండా చిన్న పిల్లలకు విడిగ గాలిపటాలు ఎగురవేయ నీయకూడదుపెద్దలైనా,పిల్లలైనా నివాసాల సమీప ప్రాంతాలు కాకుండా మైదానాల్లో మాత్రమే గాలిపటాలు ఎగురవేయాలి(సమీపంలో విద్యుత్ టవర్లు,కరెంటు తీగలు లేకుండా చూసుకోవాలి) మేడ మీదనుండి.గాలిపటాలు ఎగురవేస్తుంటే దగ్గరలో ఇనుప చువ్వలకు దగ్గరలో కరెంటు తీగలు లేకుండా చూసుకోవాలి.గాలిపటాలు తెగి కరెంటు తీగలకు చట్టుకుంటే తొలగించే ప్రయత్నం చేయవద్దు అలా చేయడంవల్ల షార్ట్ సర్క్యూట్ అయ్యి ట్రాన్స్ఫారాలు పేలడమే కాకుండా తీసే వ్యక్తికి షాక్ తలిగే ప్రమాదం ఉంది.ఒకదగ్గర ఉండ గాలిపటాలు ఎగురవేయాలి ఎగురవేస్తూ ముందూ వెనకా ఎటు పరుగెత్తినా గమణించకుంటే విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లు లేదా స్తంభాలు,టవర్లను గుర్తించనట్లైతే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.దారాలతో కూడిఉన్ పతంగిలే తప్ప చైనా మాంజాలతో కూడిన వాటిని అస్సలే వాడొద్దు...మాంజాదారం తో ప్రమాదం పొంచిఉంది కరెంటు తీగలకు తాకితే అస్సలేతెగవు పైగా లైన్ బ్రేక్డౌన్ అయ్యే అవకాశముంది మరియు మాంజాదారాలతో పక్షులతో పాటు మనుషులకు కూడా గాయాలు అయ్యే ప్రమాదం ఉంది.పై సూచనలు పాటిస్తూ తమకు తాము కాపాడుకుంటూ... ఇతరులను కూడా ప్రమాదాల బారినుండి కాపాడుతూ విద్యుత్ ప్రమాద రహిత సమాజం కోసం పాటుపడుదాం

# సమిష్టి కృషితో వికసిత భారత్



మొదటిపేజీ తరువాయి..

కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ



మొదటిపేజీ తరువాయి..

స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

## కేరళ నర్సుకు దక్కని ఊరట

### వ్యక్తిని హత్య చేసిన కేసులో ఉరిశిక్ష క్షమాభిక్షను తిరస్కరించిన ఆ దేశ అధ్యక్షుడు

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): యెమెన్ దేశంలో అక్కడి వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషిగా తేలి ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు ఆ దేశ అధ్యక్షుడి కరుణ దక్కలేదు. ఆమె పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్‌ను యెమెన్ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి తిరస్కరించారు. దాంతో ఆమెకు మరణశిక్షకు అధ్యక్షుడి ఆమోదం లభించినట్లయ్యింది. అయితే నర్సు మరణిశిక్షకు ఆమోదం తెలిపిన అధ్యక్షుడు.. ఆ శిక్ష అమలుకు మాత్రం నెల రోజుల గడవు ఇచ్చారు. నిమిషా ప్రియ 2017లో తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసి హతమార్చినట్లు కేసు నమోదైంది. అనంతరం పోలీసుల విచారణలో ఆమె హత్యకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది. దాంతో ట్రయల్ కోర్టు 2018లో నిమిషాకు ఉరిశిక్ష విధించింది. దానిపై నర్సు నిమిషా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. కానీ, సుప్రీంకోర్టు కింది కోర్టు తీర్పునే సమర్థించింది. దాంతో నిమిషా ప్రియ యెమెన్ అధ్యక్షుడిని క్షమాభిక్ష కోరింది. తాజాగా యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించారు. అయితే ఉరిశిక్ష అమలుకు నెల రోజుల సమయం ఇచ్చారు. ఈ పరిణామాలపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. యెమెన్‌లో నిమిషా ప్రియా మరణశిక్ష అంశం తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. శిక్ష నుంచి ప్రియను బయటపడేయటానికి ఆమె కుటుంబం చేస్తున్న ప్రయత్నాలు, పడుతున్న ఆవేదనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొంది. ఈ విషయంలో భారత ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. నిమిషా ప్రియను ఉరిశిక్ష నుంచి తప్పించడానికి ఆమె కుటుంబసభ్యులు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్షను తిరస్కరించడం దిగ్భ్రాంతికి గురిచేసిందని జైశ్వాల్ పేర్కొన్నారు. కేరళలోని పాలక్కడ్ జిల్లాకు చెందిన నిమిషా ప్రియ ఉపాధి కోసం 2014లో భర్త, కూతురితో కలిసి యెమెన్‌కు వెళ్లారు. ఆర్థిక కారణాలవల్ల భర్త థామస్, కూతురు కొద్ది రోజుల్లోనే స్వదేశానికి వచ్చారు. ప్రియ మాత్రం అక్కడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తూ.. ఏడాది తర్వాత సొంతంగా క్లినిక్ ఏర్పాటు చేసుకోవాలని భావించింది. అందుకోసం తన భర్త స్నేహితుడైన తలాల్ అబ్దో మహదీ సహాయం కోరింది. అక్కడ విదేశీయులు ఏదైనా సొంత వ్యాపారం లేదా సంస్థ ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే లైసెన్స్ పొందాలంటే యెమెన్ జాతీయులు హామీ ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే ఆమె తలాల్ సాయం కోరింది. ఈ క్రమంలో నిమిషా ప్రియ పాస్‌పోర్టును తన దగ్గర పెట్టుకున్న తలాల్ అబ్దో.. ఆ తర్వాత దాన్ని తిరిగి ఇచ్చేందుకు ని రాకరించాడు. దాంతో నిమిషా తన పాస్‌పోర్టును తిరిగి తీసుకోవడం కోసం అతడికి మత్తుమందు ఇచ్చి హత్యచేసింది.

### ల్యాబ్‌లో పనిచేస్తున్న ఉద్యోగిపై కత్తితో దాడి

పెద్దపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తులు, తల్వార్‌లతో రెచ్చిపోయాడు. కంప్యూటర్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగిపై కత్తి, తల్వార్‌తో విచక్షణారహితంగా దాడి చేశాడు. విద్యార్థులు చూస్తుండగానే ఈ ఘటన జరిగింది. భయంతో విద్యార్థులు పరుగులు పెట్టారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఉద్యోగిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# 24 గంటల్లోపే కూల్చివేతలా??



మొదటిపేజీ తరువాయి..

నిర్మాణాలు చేపట్టారంటూ ఖాజాగూడలో హైడ్రా ఈరోజు నిర్మాణాలను కూల్చివేసింది. దీనిని సవాల్ చేస్తూ మేకల అంజయ్య, మరికొంతమంది హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కే లక్ష్మణ్ విచారించారు.విచారణ సందర్భంగా నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోపే కూల్చివేసినట్లు హైకోర్టు గుర్తించింది. 24 గంటలే సమయం ఇస్తే ఎలా? నోటీసులు జారీ చేసిన బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని హైకోర్టు ప్రశ్నించింది. ఆక్రమణల తొలగింపుకు సంబంధించి చట్ట ప్రకారమే చర్యలు తీసుకోవాలని హైడ్రాను ఆదేశించింది. మరోసారి నోటీసులు ఇచ్చి.. పిటిషనర్ వివరణ తీసుకున్నాక చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.

## దల్లేవాల్‌కు వైద్య సాయం

### మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం
### జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,డిసెంబర్31(ప్రజాజ్యోతి): రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహర దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది.అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తెల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

# వెల్ కం 2025

మొదటిపేజీ తరువాయి..

వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర



గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.




# నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా!

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని గుర్తు చేవారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు వినిపించే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. కానీ ఇప్పుడు అదే విద్యార్థులు గుప్పెడన్నం కోసం నేడు గుండెలవిసేలా రోదిస్తున్నారు.. సిగ్గు సిగ్గు అని విమర్శించారు. ఇది పాలకుల పాపం కానీ.. విద్యార్థులకు శాపంగా మారిందని చెప్పారు. జాగో తెలంగాణ జాగో అని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పర్యటనపై కేటీఆర్ మండిపడ్డారు. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరిచే డీఎన్ఏ కాంగ్రెస్‌లోనే ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో మునిగిపోయిన ఈ సమయంలో.. రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లడం ఆశ్చర్యకరంగా ఉందని కేటీఆర్ అన్నారు.



గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ చేసిన అవమానాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. తమ పార్టీ, దేశం కోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయులను అమానించడం కాంగ్రెస్‌కు అలవాటే అని విమర్శించారు.




# అరెస్ట్ చేయొద్దు..

మొదటిపేజీ తరువాయి..

మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.




# ఐఆర్‌సీటీ మళ్లీ డౌన్.. ఇదే నెలలో మూడోసారి సమస్య

### తీవ్ర అసహనానికి గురైన ప్రయాణికులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి): ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజమ్ కార్పొరేషన్ వెబ్‌సైట్ మరోసారి డౌనయ్యింది. మంగళవారం ఉదయం ఆశ్చర్యకరంగా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలోనే వెబ్‌సైట్ మొరాయించింది. దాంతో యూజర్లు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను సరిదిద్దే పనులు కొనసాగుతున్నాయని, అందువల్ల కొంతసేపు టికెట్ బుకింగ్‌లు, కాన్సిలేషన్‌లు చేయడం వీలుపడదని ప్రకటించారు. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డౌన్ అవడం ఈ నెలలో ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య వచ్చింది. తాజాగా మూడోసారి సమస్య తలెత్తింది. డిసెంబర్ 26న ఏకంగా గంటన్నర పాటు బుకింగ్స్ నిలిచిపోయాయి. అంతకు ముందు డిసెంబర్ 9న కూడా వెబ్‌సైట్ రెండు గంటలపాటు సతాయించింది. ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా టూర్ ప్లాన్ చేసుకున్నవాళ్లు టికెట్ బుక్ చేసుకుందామంటే సమస్య తలెత్తింది. వెబ్‌సైట్ ట్రాకర్ డౌన్ డిటెక్టర్ ప్రకారం దాదాపు 47 శాతం మందికి వెబ్‌సైట్ యాక్సెస్ కాలేదు. 42 శాతం మందికి యాప్ ఓపెన్ కాలేదు. 10 శాతం మంది టికెట్ బుకింగ్ చేసుకోలేకపోయారు. ఉదయం 10 గంటల నుంచి యూజర్లు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. దీనిపై రైల్వేశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో రెండుసార్లు సైట్ డౌన్ అయినప్పుడు కూడా రైల్వే శాఖ ఎలాంటి స్పందన తెలుపలేదు. కాగా ఈ నెలలో మూడు సందర్భాల్లోనూ తత్కాల్ టికెట్లు ప్రారంభం కావడానికి సరిగ్గా 10 నిమిషాల ముందే ఉదయం 9.50 గంటలకు సైట్ డౌన్ కావడం గమనార్హం.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967